జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | ఆదివారం 23 ఆగస్టు 2026 | సంపుటి : 17 | సంచిక :34 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## కాలిఫోర్నియాలో దీపావళికి అధికారిక గుర్తింపు

- అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం
- అమెరికాలో భారతీయ పండుగకు గౌరవం.. దీపావళిని గుర్తించిన కాలిఫోర్నియా
- భారత సంతతి సభ్యులు దర్శన పటేల్, యష్ కల్రా చొరవతో తీర్మానానికి రూపకల్పన
- ప్రవాస భారతీయులకు, వారి సంస్కృతికి ఇది గొప్ప గౌరవమని హర్షం
- హిందూ, సిక్కు, బౌద్ధ, జైన సమాజాలకు దీపావళి ప్రాముఖ్యతను తీర్మానంలో ప్రస్తావన

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష సమావేశం



**ఉప్పల్,ఆగస్టు22(ప్రజాజ్యోతి)** రానున్న వినాయక చవితి, గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా ఎలాంటి అవరోధాలు లేకుండా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ తార్నాక ప్రధాన కార్యాలయం లో కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్ అన్ని జోనల్ కమిషనర్లు, విభాగాల అధిపతులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, ఐఏఎస్, మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్, ఎల్‌బీ నగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, ఐఏఎస్, అదనపు కమిషనర్ శానిటేషన్ రఘు ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు, చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వెంకటేశ్వర్ రెడ్డి, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, యూబీడి డైరెక్టర్ సునంద, సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవ రెడ్డి, ఎస్‌ఈలు,డిప్యూటీ కమిషనర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేంద్రం వ్యూహం ఏంటి!

- జేడీ వాన్స్, జొహ్రాన్ మమ్దానీలతో భేటీకి రేవంత్ ప్లాన్?
- కేంద్రం అందుకే అనుమతి నిరాకరించిందా?
- రేవంత్ రెడ్డి అమెరికా టూర్‌కు కేంద్ర అనుమతి నిరాకరణ
- జేడీ వాన్స్, మమ్దానీలతో సమావేశానికి రేవంత్ ప్లాన్ చేసినట్లు సమాచారం
- ఆ విషయాన్ని విదేశాంగ శాఖకు వెల్లడించలేదని సమాచారం
- అందుకే అనుమతి నిరాకరించినట్లు ఎన్‌డీటీవీ కథనం



హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదిత అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించిన విషయం తెలిసిందే. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, న్యూయార్క్ మేయర్ జొహ్రాన్ మమ్దానీలతో భేటీలు కూడా ఆయన పర్యటనలో భాగంగా ఉండటమే ఇందుకు కారణంగా కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపినట్లు ఎన్డీటీవీ పేర్కొంది. అమెరికా, బ్రిటన్ పర్యటనలకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కార్యాలయం విదేశాంగ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి కోరింది. బ్రిటన్ పర్యటనకు అంగీకరించిన కేంద్రం అమెరికా టూర్‌కు మాత్రం అనుమతి నిరాకరించింది. అమెరికా పర్యటనలో జేడీ వాన్స్, జొహ్రాన్ మమ్దానీలతో భేటీలను ప్రతిపాదించినప్పటికీ.. ఈ కార్యక్రమాలను విదేశాంగ శాఖతో చర్చించలేదని, రాజకీయ అనుమతి ప్రక్రియలో భాగంగా సమాచారం పంపలేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. విదేశీ పర్యటనలకు అనుమతి ఇచ్చే ముందు ముఖ్యమంత్రి వంటి ప్రజాప్రతినిధుల ప్రతిపాదిత కార్యక్రమాలను విదేశాంగ శాఖ పరిశీలిస్తుంది. పదవికి, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా కార్యక్రమాలు ఉన్నాయా? అన్నది పరిశీలించిన తర్వాతే అనుమతి ఇస్తుంది. ఈ అంశంపై శుక్రవారం విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. రేవంత్‌రెడ్డి బ్రిటన్ పర్యటనకు అనుమతి ఇచ్చామని, అమెరికా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వలేదని తెలిపారు. ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖుల విదేశీ పర్యటనలు కొన్ని ప్రమాణాలకు తగినవిగా ఉండాలని స్పష్టం చేశారు. అమెరికా పర్యటన విషయంలో ఆ ప్రమాణాలు సరిపోలకపోవడంతో అనుమతి నిరాకరించినట్లు వెల్లడించారు. అమెరికాలో తెలుగు ప్రజల సంఖ్య భారీగా ఉండటంతో రేవంత్‌రెడ్డి పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.



## గచ్చిబౌలిలో కూలిన భవనం.. ఇద్దరి దుర్మరణం

- గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో కూలిన నిర్మాణంలో ఉన్న భవనం
- ప్రమాదంలో మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు కార్మికులు మృతి
- అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్నట్టు గుర్తింపు
- క్షేత్రస్థాయి అధికారులకు ముడుపులిచ్చారంటూ స్థానికుల ఆరోపణలు

## రూ.7,000 కోట్లతో కొత్త ఎల్‌పీజీ పైప్‌లైన్లు

- తెలంగాణకు ప్రయోజనం
- రూ.7,000 కోట్లతో ఎల్‌పీజీ పైప్‌లైన్ విస్తరణకు కేంద్రం ఆమోదం
- తెలంగాణలోని చర్లపల్లి నుంచి నాగ్‌పూర్ వరకు కీలక మార్గం
- దేశవ్యాప్తంగా 1,800 కిలోమీటర్ల మేర కొత్త లైన్ల నిర్మాణం
- ప్రాజెక్టును చేపట్టనున్న గెయిల్ ఇండియా లిమిటెడ్
- తగ్గనున్న రవాణా ఖర్చులు, ప్రమాదాల ముప్పు



హైదరాబాద్

దేశంలో ఎల్‌పీజీ సరఫరా వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు రూ. 7,000 కోట్ల వ్యయంతో ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను భారీగా విస్తరించేం దుకు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ మండలి (పీఎన్‌జీఆర్‌బీ) ఆమోదం తెలిపింది. ఈ బృహత్తర ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్రానికి గణనీయమైన లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వ రంగ సంస్థ గెయిల్ (ఇండియా) లిమిటెడ్ ఆధ్వర్యంలో సుమారు 1,800 కిలోమీటర్ల మేర కొత్త పైప్‌లైన్లను నిర్మించనున్నారు.

# పేదల గుడిసెలపై తప్పుడు ప్రయోగాలు చేస్తే భరతం పడతాం






- దేశానికి సైనికుల మాదిరి మీకు అండగా ఉంటాం
- అవసరమైతే గుడిసెలో ఉంటూ మీతో పాటు తింటూ పోరాటం సాగిస్తాం
- బద్లావ్ జరూరి హై- ప్రజా చైతన్య యాత్ర ముగింపు సభలో నిప్పులు చెరిగిన కూనంనేని

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష సమావేశం

### అవరోధాలు లేని, సురక్షితమైన నిమజ్జనానికి శాఖల సమన్వయంతో పటిష్ట కార్యాచరణ



**ఉప్పల్,ఆగస్టు22(ప్రజాజ్యోతి)** రానున్న వినాయక చవితి, గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా ఎలాంటి అవరోధాలు లేకుండా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ తార్నాక ప్రధాన కార్యాలయం లో కమిషనర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి, ఐఏఎస్ అన్ని జోనల్ కమిషనర్లు, విభాగాల అధిపతులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా, ఐఏఎస్, మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్, ఎల్‌బీ నగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, ఐఏఎస్, అదనపు కమిషనర్ శానిటేషన్ రఘు ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు, చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వెంకటేశ్వర్ రెడ్డి, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, యూబీడి డైరెక్టర్ సునంద, సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవ రెడ్డి, ఎస్ఈలు,డిప్యూటీ కమిషనర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది వినాయక చవితి సెప్టెంబర్ 14న, గణేష్ నిమజ్జనం సెప్టెంబర్ 25న జరగనున్న నేపథ్యంలో నిమజ్జన కేంద్రాలు, ఊరేగింపు మార్గాలు, చెరువులు, సరస్సులు, బేబీ పాండ్ల వద్ద చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, ట్రాఫిక్, భద్రత తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా సమీక్షించారు.

**నిమజ్జన కేంద్రాలు, రహదారులపై ప్రత్యేక దృష్టి**

ప్రధాన చెరువులు, సరస్సులు, బేబీ పాండ్ల వద్ద స్టాటిక్, మొబైల్ క్రేన్లను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో తాత్కాలిక, కృత్రిమ నిమజ్జన కొలనులను ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జన కేంద్రాలకు వెళ్లే ప్రధాన రహదారులు, ఊరేగింపు మార్గాల్లో గుంతలు, దెబ్బతిన్న రోడ్లను గుర్తించి ప్యాచ్‌వర్క్, మరమ్మతు పనులను సెప్టెంబర్ 13లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సరూర్‌నగర్ సరస్సు, సఫిల్‌గూడ సరస్సు, కాప్రా సరస్సు తదితర ప్రధాన నిమజ్జన ప్రాంతాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి నిమజ్జన ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

ఊరేగింపు మార్గాల్లో ఉన్న కేబుల్ వైర్లు, చెట్ల కొమ్మలు, ఇతర అడ్డంకులను ముందు గానే తొలగించాలని, అవసరమైన చోట ట్రాఫిక్ సిగ్నల్ పోల్స్‌ను సైతం పునర్వ్యవస్థీకరించాలని అధికారులను ఆదేశించారు. భద్రతా చర్యలకు ప్రాధాన్యం

పోలీసులు,హైడ్రా,ఫైర్ సర్వీసెస్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్(డిఆర్ ఎఫ్) తదితర శాఖలతో సమన్వయం చేసుకుని నిమజ్జన కేంద్రాలు, ఊరేగింపు మార్గాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు ప్రధాన నిమజ్జన కేంద్రాల్లో బోట్లు,ఈతగాళ్లు,లైఫ్ సేవింగ్ పరికరాలు, అంబులెన్స్‌లు, పారామెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 24 గంటల పారిశుద్ధ్య నిర్వహణ


నిమజ్జన ఊరేగింపు మార్గాల్లో ప్రతి 3-4 కిలోమీటర్లకు ఒక గణేష్ యాక్షన్ టీమ్(జి ఎ టి) ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి బృందంలో ఒక శానిటరీ సూపర్‌వైజర్, ముగ్గురు ఎస్ ఎఫ్ ఏ లు, 21 మంది పారిశుద్ధ్య కార్మికులు ఉండేలా చర్యలు చేపట్టనున్నారు. గణేష్ మండపాలు, నిమజ్జన కేంద్రాలు, ఊరేగింపు మార్గాల్లో మూడు షిఫ్టుల్లో 24 గంటలూ పారిశుద్ధ్య సిబ్బందిని అందుబాటు లో ఉంచాలని, చెత్త,రాళ్ళు,సిడడి వ్యర్థాలు తదితరాలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. మినీ టిప్పర్లు,జేసీబీ ల ద్వారా చెత్తను సకాలంలో తరలించే లా చర్యలు చేపట్టాలని సూచించారు.

విద్యుత్ వెలుగులు, పచ్చదనం ప్రజా సౌకర్యాలు

ఊరేగింపు మార్గాలు, నిమజ్జన కేంద్రాలు,సరస్సుల పరిసరాల్లో తగినంత లైటింగ్ ఏర్పాటు చేసి, వీధి దీపాలు 100 శాతం పనిచేసేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. నిమజ్జన మార్గాల్లో చెట్ల కొమ్మలను ముందుగానే తొలగించి అత్యవసర హార్టికల్చర్ బృందాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అన్ని ప్రధాన నిమజ్జన కేంద్రాల వద్ద మొబైల్ టాయిలెట్లు, తాగునీటి సదుపాయాలు కల్పించడంతో పాటు నీటి సరఫరా, డ్రైనేజీ పైప్‌లైన్ లీకేజీలను ముందుగానే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,ప్రశాంతంగా, సురక్షితంగా, పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలుపరస్పర సమన్వయం తో ముందస్తు ప్రణాళిక ప్రకారం పనిచేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.

# ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్ ఆగష్టు 22(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ డివిజన్‌లోని సింహపురి కాలనీ డి బ్లాక్ లో పర్యటించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు . ఈ సందర్భంగా నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ సౌకర్యాలు, పార్కు అభివృద్ధి, పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటుతో సహా అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని నివాసితులు కోరారు. వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కాలనీలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం లహరి గ్రీన్ పార్క్ కాలనీలో మొక్కను నాటారు, కాలనీలో పర్యటించారు. అక్కడ కూడా సరైన రోడ్లు, డ్రైనేజీ పైపులైన్, పార్క్ డెవలప్మెంట్, మంచినీటి మరియు ఇతర ప్రాథమిక మౌలిక సదుపాయాలు కల్పించాలని కాలనీ వాసులు కోరారు. నివాసితులు తెలిపిన సమస్యలను పరిశీలించి, మెరుగైన మౌలిక సదుపాయాలు, ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజలకు సరైన మౌలిక సదుపాయాలు, ప్రాథమిక సౌకర్యాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని అన్నారు. నివాసితుల ఆందోళనలను వెంటనే పరిష్కరించాలని, స్థానిక అవసరాలకు అనుగుణంగా



అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బౌరంపేట ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళి యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు ఎస్వీ సురేందర్ రెడ్డి, ధర్మా రెడ్డి, పోలీస్ గోవింద్ రెడ్డి, సంజీవ్, బైండ్ల గోపాల్, కిరణ్, సాంభ శివారెడ్డి, ఏఈ సురేందర్ నాయక్, సింహపురి కాలనీ డి బ్లాక్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, లహరి గ్రీన్ పార్క్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్యామ్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ విష్ణు మరియు నాయకులు, కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూ పరిరక్షణ కై సంతకాల సేకరణ విజయవంతం.

### అఖిల పక్ష నాయకుల ప్రకటన.



జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను పరిరక్షించాలని కోరుతు నేడు నిర్వహించిన సంతకాల సేకరణ కు ప్రజల నుండీ మంచి మద్దత్తు రావడమే కాకుండా పూర్తీ సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అఖిల పక్షాల నాయకులూ సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, జనసేన నాయకులు సతీష్ బీజేపీ మాధవులు మాట్లాడుతూ దేవాలయ భూమి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నేడు ప్రజల మద్దతు కోసం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించగా ప్రజల నుండే కాకుండా వివిధ ఇతర రాజకీయ పార్టీల,బస్తి నాయకుల మద్దతు పెద్ద ఎత్తున వచ్చిందని అన్నారు. అధికారంలో ఉన్న పాలకులు,అధికారం అనుభవించిన వాళ్ళు ఆలయ భూములు అన్యాక్రాంతం అవుతుంటే పట్టించుకోక పోవడం దారుణమని,హై కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ స్థానిక రెవిన్యూ అధికారులు పట్టించుకోక పోవడం,పిర్యాదు చేసిన అలసత్వం వహించడం వల్ల ఉన్న భూమి కూడా అన్యాక్రాంతం అవుతుందని ఇప్పటికైనా అధికారులు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి అక్రమ కట్టడాలను కూల్చివేసి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ ఉద్యమం భూములను సర్వే చేసి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకునేంతవరకు కొనసాగుతుందని అన్నారు. కావున రెవెన్యూ అధికారులు వెంటనే హైకోర్టు ఆర్డర్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో చేసే ఉద్యమంలో కలిసి రావాలని దేవాలయ భూములతో పాటు ప్రభుత్వం భూములు కూడా కాపాడుకొని భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా బిఆర్ఎస్ అధ్యక్షులు రుద్రా అశోక్,ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు,మాజీ గుడి చైర్మన్ పిల్లి ఆంజనేయులు, ఆకుల సతీష్ అండ్ టీం ఆకుల సతీష్,జైశంకర్,యెర్ర యాకన్నా,వీరన్న,ముకేశ్,వంశీ లతో పాటు వందలాది మంది మద్దతుగా సంతకాలు చేసి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# పునరుద్ధరించిన మలబార్ గోల్డ్ షోరూమ్ ప్రారంభం



**హైదరాబాద్, ఆగస్ట్ 22 (ప్రజా జ్యోతి) :** పునరుద్ధరించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సోమాజిగూడ షోరూమ్‌ను నటి శ్రీనిధి శెట్టి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మలబార్ గోల్డ్, డైమండ్స్ ఎండీ, ఇండియా ఆపరేషన్స్ అషేర్ ఓ, హెడ్ రిటైల్ ఆపరేషన్స్ సిరాజ్ పి.కె చేతుల మీదుగా ప్రారంభించినట్లు మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం.పి.అహమ్మద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మారుతున్న వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సంప్రదాయ, బ్రైడల్‌తో పాటు లైట్‌వెయిట్, కాంటెంపరరీ ఆభరణాలను అందిస్తున్నామని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా రత్నాలు, అన్‌కట్ ఆభరణాల వాల్యూ యాడిషన్‌పై సెప్టెంబర్ 14 వరకు 25శాతం వరకు తగ్గింపును ప్రకటించినట్లు తెలిపారు. షోరూమ్‌లో 100 శాతం హెచ్.యూ.ఐ.డి హాల్‌మార్క్‌డ్ గోల్డ్, సర్టిఫైడ్ డైమండ్స్, లైఫ్‌టైమ్ మెయింటెనెన్స్, బైబ్యాక్, ఫెయిర్-వాల్యూ ఎక్స్ఛేంజ్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లుల 4వ వార్షికోత్సవ వేడుకలు

### అతిథిలు గా తుంగతుర్తి రవి, బండి శ్రీరాములు



**ఉప్పల్,ఆగస్ట్22(ప్రజాజ్యోతి):** శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి 4వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు చంద్రారెడ్డి ఆహ్వానం మేరకు మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పీర్జాదిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీరాములు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు.ఈ సందర్భం గా తుంగతుర్తి రవి, బండి శ్రీరాములు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లుల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజల ఐక్యత, ఆధ్యాత్మిక భావనలను పెంపొందించేలా ఇలాంటి పూజా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన చంద్రారెడ్డి కి వారు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొల్తూరి సాయి, దేవరాజు,భాను, కృష్ణ శేఖర్, రాజు, మధుకర్ రెడ్డి, సంగమేష్, శ్రవణ్ రెడ్డి, రమ భక్తులు, స్థానిక నాయకులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప గడ్డ డివిజన్ లో బాగా దెబ్బతిన్న సేవరేజ్ మ్యాన్ హోల్ లను పునర్ నిర్మించాలి

### రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

### సీవరేజ్ మ్యాన్ హోల్ ఎక్కడ దెబ్బతిన్న నాకు తెలియపరచండి

### మాజీ కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్,ఆగస్టు22(ప్రజాజ్యోతి)** బీరప్ప గడ్డ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో సీవరేజ్ మ్యాన్ హోల్స్ బాగా దెబ్బతిన్నాయని దానివల్ల వర్షపు నీరు మ్యాన్ హోల్ లోకి చేరి సీవరేజ్ ఓవర్ ఫ్లోకి కారణం అవుతున్నాయని వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ కు కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తెలపడం జరిగింది. వారు వెంటనే స్పందిస్తూ వారి సిబ్బందితో కళ్యాణపురి రాఘవేంద్ర నగర్, బ్యాంక్ కాలనీ,ధర్మపురి కాలనీ బీరప్ప గడ్డలోని కొన్ని ప్రాంతాలలో బాగా దెబ్బతిన్న మ్యాన్ హోల్ లను పునర్నిర్మాణం చేపియ్యడం జరిగింది కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుళ్ళ కొండల్ రెడ్డి, రామాంజనేయులు, శ్యామ్, కళ్యాణ్ పూరి అసోసియేషన్ అధ్యక్షులు వికాస్ వారి అసోసియేషన్ సభ్యులు గణేష్ వివిధ కాలనీ ల అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు

# 'టీచర్స్ అండ్ స్కూల్స్ ప్రొటెక్షన్ యాక్ట్' తీసుకురావాలి : ట్రస్మా




**హైదరాబాద్, ఆగస్ట్ 22 (ప్రజా జ్యోతి) :** ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ రుపారెడ్డి హత్యపై తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం(ట్రస్మా) ఆందోళన వ్యక్తం చేసింది. కేసును కాలపరిమితితో దర్యాప్తు చేసి, ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా బాధ్యులకు త్వరగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరింది. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్.రమేష్ రావు, కోశాధికారి పి.రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, కరస్పాండెంట్లు, సిబ్బంది భద్రతకు 'టీచర్స్ అండ్ స్కూల్స్ ప్రొటెక్షన్ యాక్ట్' తీసుకురావాలని డిమాండ్ చేశారు. పాఠశాలల భద్రతకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని, విద్యార్థుల క్రమశిక్షణలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచాలని కోరారు. విద్యార్థులకు కౌన్సెలింగ్, కోప నియంత్రణ, జీవన నైపుణ్యాలు, విలువల విద్యపై కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ డిమాండ్లను ముఖ్యమంత్రి, పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డీజీపీ, జిల్లా కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. 'టీచర్లను రక్షించండి-విద్యను రక్షించండి' నినాదంతో ప్రభుత్వం, తల్లిదండ్రులు, విద్యార్థులు, సమాజం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 27-08-2026న ఇందిరా పార్క్ వద్ద ధర్నా



ఈరోజు టీజీవో భవనంలో టీజీవో హైదరాబాద్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం . హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి.కృష్ణ యాదవ్. కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఖాదర్. ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా్స్త్రశీం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. శ్యామ్ గారు మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లా ఉద్యోగులు అందరూ 27 తారీఖు నాడు జరిగే నిరసన దినాన్ని పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.. హైదరాబాద్ జిల్లా శాఖ పరిధిలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారం, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ు+జుజీూజ రాష్ట్ర బాడీ పిలుపు మేరకు 27-08-2026న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు హైదరాబాద్జిల్లా శాఖ బాడీ ప్రకటించింది.ఈ సందర్భంగా 22-08-2026న జరిగిన హైదరాబాద్జిల్లా శాఖ బాడీ సమావేశంలో ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కార్యాచరణపై చర్చించారు.

**ప్రధాన డిమాండ్లు:**

2వ్రా=జని వెంటనే అమలు చేయాలి.

పెండింగ్‌లో ఉన్న 6 విడతల ణూ ఔ ఐ=ను వెంటనే విడుదల చేయాలి.

జూూను రద్దు చేసి ూూను పునరుద్ధరించాలి.

టిజిఓ హైదరాబాద్ జిల్లా వార్షిక మెంబర్షిప్ డ్రైవ్ 2026.

నూతన జుూను సమర్థవంతంగా అమలు చేయాలి.

వారానికి ఐదు రోజులు జిహెచ్ఎంసి పరిధిలోని ఏరియా ఉద్యోగులందరుకు వెసులుబాటు కల్పించాలని కోరారు..

హైదరాబాద్ ుఅర్ పరిధిలోని అన్ని శాఖల ఉద్యోగులు 27-08-2026న ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై, మన న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ు+ూహ హైదరాబాద్ జిల్లా శాఖ బాడీ పిలుపునిచ్చింది.

ఈ కార్యక్రమంలో జి ఆశన్న. ఎన్జీల రెడ్డి. వెంకటరమణ. డాక్టర్ ఎం సురేందర్. ఏ రాజేందర్. ఎం శ్రీనివాసులు. రాధాకృష్ణ. డాక్టర్ సునీత జోషి. జి ప్రభాకర్. విద్యాసాగర్. పేరయ్య. డాక్టర్ బి కుమార్. డాక్టర్ జి గాయత్రీ దేవి. వి స్వప్నిల్. చాంద్ బాషా.గౌస్. శోకతు హుస్సేన్. ఏం రవీందర్. వివేకానంద రెడ్డి. బి జ్యోతి. టీవీ సరస్వతి. డాక్టర్ వి సాయి బాబా. జిఎస్ చంద్రజ్యోతి.పూనం తదితరులు పాల్గొన్నారు

మన హక్కుల కోసం -- మన డిమాండ్ల సాధన కోసం -- ఐక్యంగా పోరాడుదాం!

హైదరాబాద్ ఐఅర్ బాడీ..

# విశ్వేశ్వరయ కళాశాలలో ఘనంగా కాన్వొకేషన్ వేడుక

పట్టాలు అందుకోవడం వారి జీవితంలో నూతన అధ్యాయానికి నాంది

జేఎన్టీయూహెచ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. సుషామ

2026 గ్రాడ్యుయేటింగ్ పట్టాలు అందుకున్న విద్యార్థులు



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 22 ప్రజా జ్యోతి:** నియోజకవర్గంలోని ఎం.పి. పటేల్‌గూడ--బొంగ్లూర్ సమీపంలోని విశ్వేశ్వరయ ఇంజినీరింగ్ కళాశాలలో 2026 కాన్వొకేషన్ వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీటెక్, ఎంటెక్, ఎంబీఏ కోర్సులకు చెందిన యూజీ, పీజీ గ్రాడ్యుయేటింగ్ విద్యార్థులకు పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి యూజీసీ--ఎంటీటీఎంసీ డైరెక్టర్, జేఎన్టీయూహెచ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. సుషామ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యా ప్రస్థానంలో కాన్వొకేషన్ వేడుక ఒక కీలక ఘట్టమని, పట్టాలు అందుకోవడం వారి జీవితంలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందని అన్నారు. విద్యార్థులు తమ విద్యను సమాజ అభివృద్ధికి ఉపయోగిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రమేష్, చైర్మన్ డాక్టర్ కె. సుధాకర్, సెక్రటరీ కె. లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ కె. మల్లికార్జున స్వామి, ట్రెజరర్ బి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు శ్రీరామ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, బాలేశ్వర్, కన్నయ్య శెట్టి, లక్ష్మీకాంత్ రెడ్డి, రాములు, కోఆర్డినేటర్ రఘుపతి, కో కన్వీనర్స్ రవివర్ధన్, శ్రీకాంత్, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్ప?రమం లో సాంస్కృతిక కార్యక్రమాలు

అలరించిన కూచిపూడి నృత్యం



**ఉప్పల్,ఆగస్టు22(ప్రజాజ్యోతి)** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నిహారికాస్ కళాక్షేత్రం నాట్య గురువు నిహారిక చౌదరి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది రామాయణ శబ్దం, దంతము భజామి, జతిస్వరం, రాముడు రాఘవుడు,పుష్పాంజలి, గరుడ గమన,భోశంభో, స్వాగతం కృష్ణ, తిల్లాన, అన్నమాచార్యకీర్తనలు మొదలైనవి కళాకారులూ అధ్య,శ్రీకృతి, తనిష్క ,తన్వి , వైష్ణవి, వంశిక, వాగ్దేవి. వెరోనికా,యశస్వి, యుక్త, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఉషోదయ కాలనీలో రూ.42.50 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 22(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్: గాజులరామారం డివిజన్ పరిధిలోని ఉషోదయ కాలనీలో రూ.42 లక్షల 50 వేల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఉషోదయ కాలనీకి మంజీరా నీటి సరఫరాను మంజూరు చేయించి, కాలనీవాసులకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి కృషి చేయాలని ఆయన సూచించారు.కాలనీవాసులు తమ ప్రాంతంలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, సంబంధిత అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి వాటి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఉషోదయ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు శాలువాతో కూన శ్రీశైలం గౌడ్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ , స్థానిక డివిజన్ అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్, ఉషోదయ కాలనీ వాసులు నరసింహారెడ్డి, సురేందర్ రెడ్డి, గురు ప్రసాద్, వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, విజయ్ కుమార్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, రమేష్, వీరన్న గౌడ, కోటేశ్వరరావు, యాదగిరి, ధూళిపాల శ్రీనివాసరావు, సోమశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో భారీగా గంజాయి చాక్లెట్లు పట్టివేత.. 22 కిలోలు స్వాధీనం



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 22(ప్రజా జ్యోతి )** శనివారం నాడు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్. ఓ. టీ కత్బుల్లాపూర్ సిబ్బంది మరియు జగద్గిరిగుట్ట పోలీసులు సంయుక్తంగా మహాదేవపురం , జగద్గిరిగుట్ట నందు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో జగద్గిరిగుట్టకు చెందిన ముగ్గురు మగ వ్యక్తులు అధే విధంగా మహారాష్ట నాందేడ్ కు చెందిన ఒక మహిళ అట్టి నాల్గురు వ్యక్తులు అక్రమంగా రవాణా చేస్తున్న సుమారు 22 కిలోల గంజాయి చాక్లెట్స్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి చాక్లెట్స్ లను అక్రమంగా తరలిస్తున్న నాల్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న గంజాయి చాక్లెట్స్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి, గంజాయి చాక్లెట్స్ లను ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఎక్కడికి తరలిస్తున్నారు, ఈ అక్రమ రవాణా వెనుక మరెవరెవరి ప్రమేయం ఉంది అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం మరియు వినియోగానికి పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఎస్. ఓ. టీ కత్బుల్లాపూర్ మరియు జగద్గిరిగుట్ట పోలీసులు సమన్వయంతో నిర్వహించిన ఈ చర్యలో 22 కిలోల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

# ఆనంద్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, ఆగస్టు 22 ప్రజా జ్యోతి** అల్వాల్ లోతుకుంటలోని బీఆర్ఎస్ నాయకుడు తేరాల ఆనంద్ (టోపీ ఆనంద్) నివాసానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆనంద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయనతో కుశల ప్రశ్నలు చేశారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని, ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఆనంద్‌కు పార్టీ శ్రేణులు అన్ని విధాలుగా అండగా ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, హేమంత్ పటేల్, జనార్ధన్, సయ్యద్ మోసిన్, సురేష్, ప్రకాష్ గౌడ్, అల్లి శ్రీనివాస్, ప్రభాకర్, కన్నా, సందీప్ రెడ్డి, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 7వ బ్లాక్‌లో కాంక్రీట్ నాణ్యత డొల్ల.. తేల్చేసిన సీడబ్ల్యూపీఆర్ఎస్ నివేదిక

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ నాణ్యతపై మరో విస్మయకర అంశం వెలుగులోకి వచ్చింది. రెండేళ్ల క్రితం కుంగిపోయిన బ్యారేజీలోని 7వ బ్లాక్‌లో కాంక్రీట్ నాణ్యత అత్యంత పేలవంగా ఉన్నట్లు పుణేకు చెందిన సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్) తన నివేదికలో స్పష్టం చేసింది. బ్యారేజీ పునరుద్ధరణ పనుల అంచనాలో భాగంగా నిర్వహించిన వివిధ పరీక్షల్లో ఈ చేదు నిజం వెల్లడైంది.సీడబ్ల్యూపీఆర్ఎస్ నిర్వహించిన అల్ట్రాసోనిక్ పల్స్ వెలాసిటీ, రీబౌండ్ హ్యామర్ పరీక్షల్లో 7వ బ్లాక్‌లోని 16 నుంచి 21వ సంఖ్య గల పియర్‌లలో కాంక్రీట్ నాణ్యత అత్యంత తక్కువగా

# రంగారెడ్డి జిల్లా బీఎస్పీ ప్రధాన కార్యదర్శిగా గ్యార మల్లేష్



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గ్యార మల్లేష్ నియమితులయ్యారు. బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో వికారాబాద్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ కుమార్ బూత్ సెక్టార్ కమిటీలు పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు. విశిష్ట అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుండెల ధర్మేందర్, ఫోర్త్ జోన్ ఇన్చార్జిగా అంతటి నాగన్న, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా దొడ్డ శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీఎస్పీ ప్రధాన కార్యదర్శి గ్యార మల్లేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బహుజన సమాజం సేవ కోసం, బహుజన రాజ్యం కోసం నిరంతర కృషి చేస్తానని, బహుజన ప్రజలకు మహనీయులు చేసిన సేవని ప్రతి కుటుంబానికి పరిచయం చేస్తామన్నారు. రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనకు బాధ్యతలు అప్పగించిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# వనస్థలిపురంలో ఘనంగా వారాహి సిల్క్స్ 6వ బ్రాంచ్ ప్రారంభం

సందడి చేసిన సినీ తారలు.. తేజ సజ్జా, మీనాక్షి చౌదరి

**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 22(ప్రజాజ్యోతి)** వనస్థలిపురం ప్రజలకు మరింత చేరువగా



ప్రముఖ వస్త్రాభరణాల సంస్థ వారాహి సిల్క్స్ తన 6వ బ్రాంచ్‌ను శనివారం ఘనంగా ప్రారంభించింది. వనస్థలిపురం ఎక్స్ రోడ్స్ వద్ద ఏర్పాటు చేసిన ఈ నూతన షోరూం ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ హీరో తేజ సజ్జా, ప్రముఖ హీరోయిన్ మీనాక్షి చౌదరి ముఖ్య అతిథులుగా హాజరై, షోరూం నిర్వాహకులతో కలిసి షోరూంను ప్రారంభించారు.సినీ తారలు రావడంతో అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వారిని చూసేందుకు అభిమానులు ఉత్సాహంగా పోటీపడ్డారు.వారాహి సిల్క్స్ ప్రత్యేకతగా నిలిచే కాంచీపురం పట్టు చీరలతో పాటు వివిధ రకాల సంప్రదాయ వస్త్రాలను అందుబాటులో ఉంచినట్లు సంస్థ ప్రచారంలో పేర్కొంది. నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రారంభ ఆఫర్లుగా కొనుగోళ్లపై గోల్డ్ సిల్వర్ కాయిన్స్ ఉచితంగా అందించడం జరుగుతుందని ప్రకటించింది.వనస్థలిపురం ప్రాంతంలో నూతన షోరూం అందుబాటులోకి రావడం స్థానికంగా చీరలు, సంప్రదాయ వస్త్రాల కొనుగోలుదారులకు మరిన్ని ఎంపికలను అందించనుంది. నాణ్యత, సంప్రదాయం, ఆధునిక అభిరుచుల సమ్మేళనంతో వినియోగదారులకు ప్రత్యేక షాపింగ్ అనుభూతిని అందించడమే లక్ష్యంగా వారాహి సిల్క్స్ ముందుకు సాగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా తేజ సజ్జా, మీనాక్షి చౌదరితో అభిమానులు ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.సినీ తారల సందడి, ప్రత్యేక అలంకరణలతో వనస్థలిపురంలోని వారాహి సిల్క్స్ కొత్త షోరూం ప్రారంభోత్సవం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మనసురాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, కొప్పుల విటల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో పరిశోధన, అత్యాధునిక సాంకేతికతలపై దృష్టి

**శ్రీహరికోట :** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇకపై లాంచ్ వెహికల్స్ తయారీ, సాధారణ శాటిలైట్ల తయారీ వంటి కార్యకలాపాల నుంచి ఇస్రో క్రమంగా తప్పుకోనుంది. ఈ బాధ్యతలను ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలకు అప్పగించనుంది. ఇస్రో పరిశోధన, అత్యాధునిక సాంకేతికత అభివృద్ధి, శాస్త్రీయ ప్రయోగాలు, ప్రత్యేక మిషన్లపై మరింత దృష్టి పెట్టనుంది.ఎకానమిా సమ్మిట్‌లో ఇన్‌స్పేస్ చైర్మన్ డాక్టర్ పవన్ గోయెంకా ఈ విషయాన్ని వెల్లడించారు. “ఇస్రో ఇకపై ఎలాంటి లాంచ్ వెహికల్స్‌ను తయారు చేయదు. వాటి తయారీని ప్రైవేట్ రంగం లేదా ప్రభుత్వ రంగ సంస్థలు చేపడతాయి” అని ఆయన తెలిపారు.ఈ మార్పు ఇప్పటికే ప్రారంభమైంది. చిన్న ఉపగ్రహాలను ప్రయోగించే స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్వీ) సాంకేతికత, ఉత్పత్తి హక్కులను బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)కు బదిలీ చేశారు.తదుపరి దశలో భారత్ ప్రధాన రాకెట్లైన పీఎస్ఎల్వీ (పీఎస్ఎల్వీ), ఎల్వీఎం-3 (ఎల్వీఎం3) సాంకేతికత, తయారీ కూడా ప్రైవేట్ రంగానికి బదిలీ చేసే దిశగా చర్యలు సాగుతున్నాయి. అయితే ఈసారి ప్రభుత్వ రంగ సంస్థలకు బదులుగా ప్రైవేట్ పరిశ్రమలకే అవకాశం కల్పించనున్నట్లు గోయెంకా తెలిపారు.ఇకపై ఇస్రో ఒక తయారీ సంస్థగా కాకుండా ప్రధానంగా పరిశోధన, అభివృద్ధి సంస్థగా పనిచేయనుంది. కొత్త సాంకేతికతలు, శాస్త్రీయ మిషన్లు, ప్రత్యేక ఉపగ్రహాలు, అధునాతన అంతరిక్ష మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించనుంది.ఒక సాంకేతికత అభివృద్ధి చెంది వాణిజ్యపరంగా వినియోగించేందుకు సిద్ధమైన తర్వాత దానిని ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేస్తామని గోయెంకా చెప్పారు. ఇప్పటివరకు ఇస్రోకు చెందిన 120 సాంకేతికతలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేసినట్లు ఆయన వెల్లడించారు.ప్రభుత్వం నిర్మిస్తున్న కొత్త లాంచ్ సెంటర్ నిర్వహణ బాధ్యతలను కూడా ప్రైవేట్ రంగానికి అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించిన ఆపరేటర్‌ను వచ్చే నాలుగు లేదా ఐదు నెలల్లో ఖరారు చేసే అవకాశం ఉందని గోయెంకా తెలిపారు.భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను ప్రస్తుతం ఉన్న సుమారు 8 బిలియన్ డాలర్ల నుంచి 2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే ప్రభుత్వ డిమాండ్, అంతరిక్ష సాంకేతికతను ఇతర రంగాల్లో విస్తృతంగా వినియోగించడం, అంతర్జాతీయ మార్కెట్లలో భారత సంస్థల విస్తరణ కీలకమని గోయెంకా

# సుభాష్ నగర్ స్టీల్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి --- ఆకుల సతీష్ అండ్ టీమ్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 22(ప్రజా జ్యోతి ) కుత్బుల్లాపూర్: సుభాష్ నగర్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని ఆకుల సతీష్ ఆధ్వర్యంలోని బృందం సందర్శించి పరిశీలించింది. గత 8 నెలలుగా పనులు నత్తనడకన సాగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ గ్రామం, అయోధ్య నగర్ చౌరస్తా నుంచి సుచిత్ర వరకు ప్రతిరోజూ భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతూ వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమవుతోంది.స్టీల్ బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేస్తే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యకు గణనీయమైన పరిష్కారం లభించే అవకాశం ఉందని ఆకుల సతీష్ అండ్ టీమ్ పేర్కొన్నారు. అందువల్ల సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా బ్రిడ్జిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పత్రికా ముఖంగా కోరారు.అదేవిధంగా, బ్రిడ్జి ప్లానింగ్‌లో పలుమార్లు మార్పులు చేయడం వల్లే పనుల్లో జాప్యం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారని బృందం పేర్కొంది. అభివృద్ధి పనుల్లో రాజకీయ కారణాలతో జాప్యం జరిగితే చివరికి నష్టపోయేది సామాన్య ప్రజలేనని వారు అన్నారు.
ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలను దృష్టిలో ఉంచుకుని జోనల్ కమిషనర్ ప్రత్యేకంగా దృష్టి సారించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి స్టీల్ బ్రిడ్జి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ అండ్ టీమ్ డిమాండ్



చేసింది."రాజకీయాలకు అతీతంగా ప్రజల సౌకర్యమే లక్ష్యంగా అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి" అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, కంది శ్రీరాములు, హనుమాన్ జీ తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్లయినా.. హామీలు నెరవేరేదెప్పుడు

**ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు**

**అదే కె.వి.ఆర్ గ్రౌండ్‌లో ఎస్సీ--ఎస్టీ జేఏసీ సమావేశం**

చేవెళ్ల, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి): మూడేళ్ల క్రితం ఎస్సీ--ఎస్టీల అభ్యున్నతికి హామీలు ప్రకటించిన అదే వేదికపై.. వాటి అమలుపై ప్రశ్నించేందుకు ఎస్సీ--ఎస్టీ జేఏసీ సిద్ధమైంది. 2023 ఆగస్టు 26న చేవెళ్లలోని కె.వి.ఆర్ గ్రౌండ్‌లో రేవంత్‌రెడ్డి, మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో జరిగిన ఎస్సీ--ఎస్టీ డిక్లరేషన్ సభకు మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా.. ఈనెల 26న అదే గ్రౌండ్‌లో జేఏసీ సమావేశం నిర్వహించనున్నారు. డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీల్లో అనేకం ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని జేఏసీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల ముందు ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే వాటి



అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. ఎస్సీ--ఎస్టీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు.

హామీలిచ్చిన చోటే.. ప్రశ్నించేందుకు

ఈనెల 26న జరగనున్న సమావేశం ఏర్పాట్లను పరిశీలించేందుకు జేఏసీ నాయకులు శుక్రవారం కె.వి.ఆర్ గ్రౌండ్‌ను సందర్శించారు. మూడేళ్ల క్రితం ఇదే వేదికపై ఎస్సీ--ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించి హామీలు ఇచ్చారని, ప్రస్తుతం అదే వేదికపై వాటి అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ మాదిగ, భారత ఎరుకల కుల వృత్తుల అభివృద్ధి సేవా సంస్థకు చెందిన కండేల వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగయ్య, కండేల వెంకటేశ్వరరావు, దళిత నాయకుడు బ్యాగరి సుదర్శన్, ఎరుకల వెంకటేష్ తదితరులు గ్రౌండ్‌ను పరిశీలించారు. హక్కులు.. సంక్షేమంపై చర్చ

సమావేశంలో ఎస్సీ--ఎస్టీ డిక్లరేషన్ హామీల అమలు, హక్కుల పరిరక్షణ, సంక్షేమం, పెండింగ్ సమస్యల పరిష్కారం తదితర అంశాలపై చర్చించనున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యాచరణపై కూడా సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. మూడేళ్ల క్రితం హామీలు ఇచ్చిన అదే వేదికపై.. మూడేళ్ల తర్వాత వాటి అమలుపై నిలదీసేందుకు నిర్వహిస్తున్న సమావేశానికి ఎస్సీ--ఎస్టీ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ఎస్సీ--ఎస్టీ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.

# అంజయ్య లో ఆరు అంతస్తుల భవనం కూలి ముగ్గురు దుర్మరణం పలువురికి గాయాలు

**తక్షణమే చనిపోయిన గాయాలపాలైన వారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి**

**ఈ దుర్ఘటనకు కారణం అవినీతి అధికారులు, అవినీతి అధికార పార్టీ నాయకులే**

**శేరిలింగంపల్లి, ఆగస్టు 21 (ప్రజాజ్యోతి):** ఇకనైనా ప్రభుత్వం,హైడ్రా,సీఎంసీ అధికారులు మేల్కొని అనుమతులు లేని అధిక అంతస్తులు, నాణ్యత లేని కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కోరిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. శనివారం అంజయ్య నగర్ డివిజన్, అంజయ్య నగర్ కాలనీ లో 50 గజాలలో 6 అంతస్తుల భవనం నాణ్యత లేకుండా కట్టడం వలన భవనం కూలి పక్కన ఉన్న అపార్ట్మెంట్ పై పడిపోయి ఉమేష్ ,మోహబాత్ అనే ముగ్గురు మధ్యప్రదేశ్ కార్మికులు చనిపోయారని , పలువురు తీవ్ర గాయాలపాలయ్యారని తెలియగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను ఆదుకోవాలని,ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంజయ్య నగర్ గచ్చిబౌలి, హై టెక్ సిటీ ప్రాంతాలకు దగ్గరలో ఉండటం వలన అద్దెలకు ఆశపడి 50 ,60 ,80 ,100 గజాలలో ,6,7,8,9 అంతస్తుల భవనాలు కడుతున్నారని,అడ్డుకుని చర్యలు తీసుకోవాల్సిన అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికార పార్టీ రాజకీయ నాయకులు లంచాలకు అలవాటు పడి అడ్డుకోకపోగా అండగా ఉండి ఇలాంటి ఘటనలకు కారకులవుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రతి సంవత్సరం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయని,గతంలో కూడా చాలా సార్లు అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్ లలోని అక్రమ కట్టడాలపై కంప్లైంట్లు ఇవ్వడం జరిగిందని అయిన కానీ పట్టించుకునే పరిస్థితి లేదని,ఈ అక్రమ కట్టడాల వలన పార్కింగ్ కు





ఇబ్బంది,.రోజు పొంగుతున్న డ్రైనేజ్, సరైన నాళాలు లేవు, కనీసం వాటర్ ట్యాంకర్ వెళ్ళే పరిస్థితి లేదు, అన్ని విధాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇకనైనా అధికారులు మేల్కొని నాణ్యత లేని,అక్రమ అధిక అంతస్తులు భవనాలపై సర్వే నిర్వహించే వాటిని కూల్చివేయాలని డిమాండ్ చేశారు, చనిపోయిన వారికి, ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం గాయాలపాలైన వారికి ఆసుపత్రి ఖర్చులకు సహాయం అందించాలని ప్రభుత్వాన్ని, అధికారాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రవి నాయక్, జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు సాగర్, నాయకులు మన్యం కొండ సాగర్,ధనరాజ్,సరోజ రెడ్డి, ఆమని, మల్లికార్జున్, స్థానిక కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ధర పెరిగే దాకా.. పంటను దాచుకోవచ్చు

**చేవెళ్ల ఉద్యాన అధికారి కీర్తి కృష్ణ**

**కోల్డ్ స్టోరేజ్‌పై చేవెళ్ల రైతులకు అవగాహన**



**చేవెళ్ల, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** పంట చేతికొచ్చిన సమయంలో మార్కెట్‌లో ధర లేకపోతే రైతులు తొందరపడి అమ్మాల్సిన అవసరం లేదని ఉద్యాన శాఖ అధికారి కీర్తి కృష్ణ సూచించారు. కోల్డ్ రూమ్స్‌లో పంటను రెండు నుంచి మూడు వారాల పాటు నిల్వ చేసుకుని, మార్కెట్‌లో ధర పెరిగిన తర్వాత విక్రయించుకోవచ్చని తెలిపారు. ఈ విధానంతో రైతులు గిట్టుబాటు ధర పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం చేవెళ్ల డివిజన్ రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కోల్డ్ స్టోరేజ్ రూమ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం చిట్టంపల్లి గ్రామంలో ఎకో ఫ్రాస్ట్ సంస్థ సోలార్ పవర్‌తో ఏర్పాటు చేసిన కోల్డ్ రూమ్‌ను రైతులు సందర్శించారు. కోల్డ్ రూమ్ పనితీరు, పంటల నిల్వ విధానం, రైతులకు కలిగే ప్రయోజనాలను అధికారులు, సంస్థ ప్రతినిధులు వివరించారు. మార్కెట్‌లో ధరలు తగ్గినప్పుడు పంటను నిల్వ చేసి.. ధరలు పెరిగిన తర్వాత విక్రయించుకోవచ్చని సూచించారు. రైతుల అవసరాలకు అనుగుణంగా 2, 5, 10 టన్నుల సామర్థ్యంతో కోల్డ్ రూమ్స్‌ను క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేసుకోవచ్చని ఎకో ఫ్రాస్ట్ ప్రతినిధులు తెలిపారు. వాణిజ్య అవసరాలకు అనుగుణంగా పెద్ద సామర్థ్యం కలిగిన కోల్డ్ స్టోరేజ్‌లను కూడా నిర్మించి ఇవ్వగలమని చెప్పారు. పెద్ద కోల్డ్ స్టోరేజ్ నిర్మాణాలకు ప్రభుత్వం 35 శాతం రాయితీ అందిస్తుందని ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి నర్సింలు, ఎకో ఫ్రాస్ట్ రీజినల్ మేనేజర్ చాంద్ పాషా, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఎన్‌జీవో మేనేజర్ రత్నాకర్, రైతులు మాణిక్యం, అమృత రాజు, శివ, సృజయ్, శ్యామల, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తికి గౌరవం -- పర్యావరణానికి బాధ్యత

**సిఎంసి ఆధ్వర్యంలో 17 దేవాలయాల్లో డివైన్ వేస్ట్ కలెక్షన్ డ్రైవ్**





**శేరిలింగంపల్లి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8:00 గంటల నుంచి 11:00 గంటల వరకు సిఎంసి పరిధిలోని 17 దేవాలయాల్లో డివైన్ వ్యటస్ట్ కలెక్షన్ డ్రైవ్ నిర్వహించారు.పౌరుల నుంచి వివిధ రకాల వస్తువులను క్రమబద్ధంగా స్వీకరించి,వాటిని గౌరవప్రదంగా నిర్వహించడంతో పాటు,తదుపరి రీసైక్లింగ్,పునర్వినియోగ ప్రక్రియలకు తరలించేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు.పౌరులు ముందుగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని వస్తువులను అందజేశారు.సేకరించిన వస్తువులను అప్పటికప్పుడే తూకం వేసి, సంబంధిత వివరాలను నమోదు చేశారు.మొత్తం 922 ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. పాల్గొన్న వారికి వారి రిజిస్ట్రేషన్,సేకరణ వివరాల ఆధారంగా ఈ-సర్టిఫికెట్లు అనంతరం అందించనున్నారు.ఆన్‌లైన్ విధానానికి అదనంగా,వివరాల ధృవీకరణ,రీకన్సిలియేషన్ కోసం మాన్యువల్ రికార్డులను కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విగ్రహాలు, లోహ వస్తువులు,పిఓపి వస్తువులు,ప్లాస్టిక్ వస్తువులు,చెక్క ఫ్రేమ్‌లు,గాజు వస్తువులు, పుస్తకాలు,ఇతర అనుబంధ వస్తువులు సేకరించబడ్డాయి.17 దేవాలయాల నుంచి మొత్తం 2,425.85 కిలోల వస్తువులు సేకరించారు.సేకరణ,తూకం ప్రక్రియ అనంతరం ఉద్వాసన పూజ నిర్వహించారు.అనంతరం సేకరించిన వస్తువులను విడదీసి,వాటి పదార్థ స్వభావాన్ని బట్టి వేర్వేరుగా విభజించారు.ఇలా వేరు చేసిన పదార్థాలను తదుపరి రీసైక్లింగ్ మరియు తగిన ప్రాసెసింగ్ ప్రక్రియలకు తరలించనున్నారు.తద్వారా సేకరించిన వస్తువులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, సాధ్యమైన మేరకు వనరుల పునరుద్ధరణ మరియు పునర్వినియోగానికి ఉపయోగించనున్నారు.కార్యక్రమం అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు సీఎంసి కమిషనర్,కుకట్‌పల్లి జోనల్ కమిషనర్, అడిషనల్ కమిషనర్ (శానిటేషన్) కలిసి అల్విన్ కాలనీలోని శ్రీ చిత్తారమ్మ దేవాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, సేకరణ,తూకం,రికార్డు నిర్వహణతో పాటు ఉద్వాసన పూజ అనంతరం చేపడుతున్న విడదీయడం,విభజన ప్రక్రియలను పరిశీలించారు.మొత్తం 922 ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు, 2,425.85 కిలోల వస్తువుల సేకరణతో నిర్వహించిన ఈ డివైన్ వేస్ట్ కలెక్షన్ డ్రైవ్, పర్యావరణ పరిరక్షణ,వనరుల పునరుద్ధరణ, రీసైక్లింగ్‌ను ప్రోత్సహిస్తూ,సైబరాబాద్‌ను మరింత పరిశుభ్రమైన,పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దే సిఎంసి ప్రయత్నాల్లో భాగంగా కొనసాగుతోంది.

# జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలి

**ఉప్పల్,ఆగస్టు22(ప్రజాజ్యోతి)** కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెడతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దాదాపు మూడు సంవత్సరాలు గడిచినా, ఆ హామీ ఇప్పటికీ నెరవేరలేదు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు మీడియా సమావేశంలో జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని బిజెపి డిమాండ్



చేస్తోంది.. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కొమురయ్య,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్, పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ బిజెపి ఓబీసీ మోర్చా గీతా సెల్ రాష్ట్ర మాజీ కన్వీనర్, కిరణ్ గౌడ్ కృష్ణ పటేల్ వెంకటేష్ గౌడ్ మీరయ్య గౌడ్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు,

# పేదల గుడిసెలపై తప్పుడు ప్రయోగాలు చేస్తే భరతం పడతాం

**దేశానికి సైనికుల మాదిరి మీకు అండగా ఉంటాం**

**అవసరమైతే గుడిసెలో ఉంటూ మీతో పాటు తింటూ పోరాటం సాగిస్తాం**

**బద్లావ్ జరూరి హై- ప్రజా చైతన్య యాత్ర ముగింపు సభలో నిప్పులు చెరిగిన కూనంనేని**





**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** పేదల గుడిసెలపై ఎవరెన్ని తప్పుడు ప్రయోగాలు చేసిన ఒరిగేదేమీ లేదని, గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు తల్లిదండ్రులుగా భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని, దేశానికి రక్షణగా సైనికులు సరిహద్దుల్లో ఎలా కాపలా కాస్తున్నారో అలాగే భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు తాము అండగా ఉంటామన్నారు. తప్పుడు పత్రాలు సృష్టించి భూదాన్ భూమిని ప్రైవేటు భూమిగా కోర్టులో నిరూపించాలని తప్పుడు ప్రయోగాలు చేస్తే భరతం పడతాం ఖబర్దార్ అంటూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు రెవెన్యూ పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీ పేజ్ 3 భూ పోరాట కేంద్రంలో బద్ల జరూర్ హై( మార్పు కావాలి) కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రజా చైతన్య యాత్ర ముగింపు బహిరంగ సభను సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గుడిసెలు వేసుకున్న ప్రతి నిరుపేదకు ఇళ్ల పట్టాలు దక్కేవరకు విశ్రమించమన్నారు. గుడిసెలు వేసుకొని నాలుగు సంవత్సరాలుగా ఎండ వాన చలికి ఇక్కడ నివసిస్తున్న వారు ధనవంతులో నిరుపేదలో ప్రభుత్వం ఆలోచించాలన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ దేశ సంపద మొత్తం ఒకరిద్దరి చేతుల్లోనే ఉండాలని అదే వారి సిద్ధాంతమని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీ లకు అప్పగించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అవి అన్నారు. ప్రజలందరూ ఏకమై ఈ కుట్రలను అడ్డుకోకపోతే మనమందరం ప్రమాదంలో పడతామని హెచ్చరించారు. దేశానికి బిజెపి ఆర్ఎస్ఎస్ అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. ఎంతమంది సీనియర్ లాయర్లను నియమించుకున్న, ఐఏఎస్ ఐపీఎస్ అధికారులను మేనేజ్ చేసిన భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకున్న వారి గజం భూమిని కూడా ఏమి చేయలేరని హెచ్చరించారు. కమ్యూనిస్టు పార్టీ చరిత్రను తిరగేసి చూస్తే ఆ విషయం స్పష్టమవుతుందన్నారు. గతంలో ఎన్టీఆర్ నగర్,సింగరేణి కాలనీలో సుప్రీం కోర్టు నుండి ఆర్డర్స్ తీసుకువచ్చిన ప్రభుత్వాలు ఒక్క గుడిసెను కూడా తొలగించ లేదన్నారు. ఇక్కడ న్యాయస్థానాల నుండి ఎన్ని ఆర్డర్స్ ఉన్నాయని కాదని పొజిషన్ లో ఉన్న వాళ్ళదే భూమి అనే సత్యాన్ని అందరూ గుర్తు ఎరగాలన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ భూదాన్ భూముల్లో వేసుకున్న గుడిసెలు త్వరలో తొలగిస్తారని కొందరు దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకట్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాల క్రితం భూదాన్ భూమిలో ఎర్రజెండాలు పాతి భూ పోరాటానికి పిలుపునిచ్చారన్నారు. సిపిఐ పార్టీకి కాంగ్రెస్ పార్టీతో ఉన్న మిత్రపక్ష బంధంతో సీఎం రేవంత్ రెడ్డి తో సిపిఐ ప్రతినిధి బృందం కలిసి గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల పట్టాలు మౌలిక వసతులు కల్పించాలని ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. గుడిసెలు వేసుకున్న పేదలకు న్యాయం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారన్నారు. 24 సంవత్సరాలుగా ఈ భూమి భూదాన్ భూమి అని రికార్డులో ఉందన్నారు. 1954లో ఈ భూమి పట్టాదారు వినోబావే కు తన 100 ఎకరాల భూమిని భూదాన్ బోర్డు కు దాన పత్రంగా అందించిన లిఖితపూర్వకమైన పత్రం తమ వద్ద ఉందన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ భూదాన భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలపై ఎన్ని అసత్య ప్రయత్నాలు చేసినా బూడిదలో పోసిన పన్నీరే అన్నారు. గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల పట్టాలు దక్కేవరకు తమ పోరాటం ఆగదు అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ పార్టీ నిరుపేదలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా నాయకులు దత్తు నాయక్, సామిడి శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు అజ్మీర్ హరి సింగ్ నాయక్, పబ్బతి లక్ష్మణ్, క్రాంతి, కేతరాజు నరసింహ, నవనీత,శ్రీదేవి,దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొనగా, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ ఆటపాట సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముగింపు బహిరంగ సభకు భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకున్న మహిళలు భారీ సంఖ్యలో తరలి రావడంతో జన సంద్రాన్ని తలపించింది.

# సిద్దాపూర్ చెత్త తరలింపు కేంద్రం రద్దు కోసం శాసనసభలో పోరాడాలి

**స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు పోరాట సమితి వినతి**



కొత్తూరు ఆగస్టు 22 (ప్రజా జ్యోతి) కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో ఏకో టౌన్ పేరుతో చెత్త తరలింపు కేంద్రం ఏర్పాటు కోసం 86 ఎకరాల భూమిని జీహెచ్ఎంసీకి బదలాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో ఆర్టీ నంబర్ 641ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సిద్దాపూర్ చెత్త తరలింపు కేంద్రం వ్యతిరేక పోరాట సమితి నాయకులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ చెత్త తరలింపు కేంద్రం ఏర్పాటు వల్ల సిద్దాపూర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోని సుమారు 50 గ్రామాల ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. చెత్త నుంచి వెలువడే దుర్వాసన, విషపూరిత ద్రవాలు, హానికర వాయువుల వల్ల ప్రజారోగ్యానికి, పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. చెత్త కుళ్లడం వల్ల వెలువడే మీథేన్, కార్బన్ డయాక్సైడ్, హైడ్రోజన్ సల్ఫైడ్ వంటి వాయువులతో శ్వాసకోశ సమస్యలు, ఉబ్బసం, అలర్జీలు, చర్మవ్యాధులు ఏర్పడే అవకాశం ఉందన్నారు. మీథేన్ వాయువు వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చెత్త నుంచి వెలువడే విషపూరిత ద్రవం భూమిలోకి ఇంకి భూగర్భ జలాలను కలుషితం చేసే ప్రమాదం ఉందన్నారు. ఈ ప్రాంతంలోని గొలుసుకట్టు చెరువుల ద్వారా కలుషిత నీరు హైదరాబాద్‌కు తాగునీటిని అందించే హిమాయత్ సాగర్‌లోకి చేరే అవకాశం ఉందని తెలిపారు. ఒకవైపు మూసీ నదిని సుందరీకరించి కాలుష్యాన్ని తగ్గించేందుకు చర్యలు చేపడుతున్న ప్రభుత్వం, మరోవైపు మూసీ పరివాహక ప్రాంతంలో చెత్త కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సమంజసం కాదన్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి సమీపంలో చెత్త తరలింపు కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల చెత్తకు ఆకర్షితమయ్యే పక్షుల కారణంగా విమానాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతిపాదిత ప్రాంతంలో భూగర్భ వాయువు సరఫరా పైపులైన్ ఉండటంతో భవిష్యత్‌లో భారీ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. చెత్త కేంద్రం ఏర్పాటుతో పరిసర ప్రాంతాల్లో భూముల విలువలు భారీగా పడిపోయే ప్రమాదం ఉందని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు, సురక్షితమైన ఆహారం అందడం కష్టమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చెత్త తరలింపు కేంద్రం రద్దు కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి చేస్తున్నారని గుర్తు చేసిన నాయకులు, ప్రభుత్వం జారీ చేసిన జీవో ఆర్టీ నంబర్ 641ను వెనక్కి తీసుకునేలా శాసనసభలో ప్రజల తరఫున బలంగా పోరాడాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందిస్తూ “డంపింగ్ యార్డు రద్దు కోసం నా వంతు కృషి చేస్తున్న విషయం మీరు గుర్తించారు. తప్పకుండా శాసనసభలో ప్రజల పక్షాన పోరాటం చేస్తాను. చెత్త కేంద్రం రద్దు కోసం నా వంతు కృషి కొనసాగిస్తాను” అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దాపూర్ చెత్త తరలింపు కేంద్రం వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ మూడావత్ రాంబాల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్, సహాధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, వద్దే బాలయ్య, ఈశ్వర్ నాయక్, సహ కన్వీనర్లు భూక్యా రజిత, రవీంద్రనాథ్, శ్రీకాంత్, పవన్ చౌహాన్, మహేష్, సలహాదారులు అబ్దుల్ రబ్ జామి, నాయకులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు శాస్త్రీయ సలహాలు తెలుసుకొని పంటల్లో మంచి దిగుబడి సాధించాలి

ఎఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ చంద్రమోహన్

సెప్టెంబర్ 10 లోపల రైతులు పంట ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి శంషాబాద్ మండల వ్యవసాయ అధికారి శ్వేత

రాయన్న గూడ గ్రామంలో వయ్యారిభామ పార్టీనియం వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు

పాల్గొన్న కాచారం సర్పంచ్ రామ్ గోపాల్, మండల వ్యవసాయ అధికారి శ్వేత, వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు



రాజేంద్రనగర్, ఆగష్టు 22 (ప్రజా జ్యోతి) రైతులు శాస్త్రీయ సలహాలు తెలుసుకొని పంటల్లో మంచి దిగుబడి సాధించాలని ఎఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ చంద్రమోహన్ పేర్కొన్నారు.

వయ్యారిభామ పార్టీనియం వల్ల కలిగే నష్టాల పై అవగాహన సదస్సు 21వ పార్టీనియం అవగాహన వారోత్సవాలు అఖిలభారత కలుపు యాజమాన్య పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో శనివారం రంగారెడ్డి జిల్లా కాచారం గ్రామపంచాయతి పరిధిలోని రాయన్నగూడ దత్తత గ్రామంలో జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, గ్రామ సర్పంచ్ రాంగోపాల్, మండల వ్యవసాయ అధికారి శ్వేత, సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దత్తత గ్రామంలో వివిధ కార్యక్రమాలు రూపకల్పన చేయడం జరుగుతుందని రైతులకు తెలియజేశారు. రైతులు శాస్త్రీయ సలహాలు తెలుసుకొని పంటల్లో మంచి దిగుబడి సాధించడమే కాకుండా ప్రస్తుత తరుణంలో యాంత్రీకరణ ఆవశ్యకతను తెలుసుకొని రైతు సోదరులు పాటించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం లేదా వ్యవసాయ శాఖ సూచించిన వరి రకాలు మంచి దిగుబడిని ఇచ్చే ఏడు వరి రకాలు సాగు చేసే విధంగా రైతులని ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అని కోరారు. ఆ వరి రకాలు ఆర్ఎన్ఆర్ వన్ ఫైవ్ జీరో ఫోర్ ఎయిట్ కే ఎన్ ఎం 1638 కే ఎన్ ఎం 733 బి పి టి 5204 డబ్ల్యూ జి ఎల్ 44 హెచ్ఎంటి సోనా జైశ్రీరామ్ అని తెలియజేశారు.

అఖిలభారత కలుపు యాజమాన్యం పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి పద్మజ మాట్లాడుతూ వయ్యారి భామ కలుపు మొక్కల వల్ల కలిగే నష్టాలు తెలియజేశారు ఈ కలుపు మొక్క సాధారణంగా పంట పొలాల్లో ఖాళీ బీడు భూముల్లో రోడ్ల పక్కన ఎక్కడపడితే అక్కడ ప్రతికూల పరిస్థితులను కూడా తట్టుకొని పెరుగుతుందని, అంతేకాక ఒక్కొక్క మొక్క ద్వారా 50 వేల నుంచి 60 వేల వరకు విత్తనాలు ఉత్పత్తి అయి వీటి యొక్క వ్యాప్తి విపరీతంగా పెరుగుతుందని తెలియజేశారు. ఈ మొక్క ఉన్నచోట ఇతర గడ్డి లేదా పంట మొక్కల్ని పెరగనియ్యకుండా చేస్తుందని అంతేకాక అంతేకాక మనుషుల్లో చర్మవ్యాధులు శ్వాసకోశ వ్యాధులు దద్దుర్లు ఆస్తమా ఆయాసం జ్వరం కండ్ల కండ్ల కలక లాంటి సమస్యలు వీటి యొక్క పొప్పడి మరియు ఆకుల వల్ల కలుగుతుందని తెలియజేశారు. పశువుల్లో ఈ వయ్యారిభామ వల్ల జ్వరం పాలిచ్చే పశువుల్లో పాల యొక్క నాణ్యత తగ్గిపోతుందని తెలియజేశారు. వయ్యారి భామను పూతకు రాకముందే నిర్మూలించుకోవాలని ముఖ్యంగా సామూహిక నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాలని గ్రామస్తులని కోరారు.

శంషాబాద్ వ్యవసాయ అధికారి శ్వేత మాట్లాడుతూ

రైతులు శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించాలని అన్నారు మరియు రైతులు ధ్రువీకరించిన లేదా నోటిఫై చేసిన వరి రకాలను వేసుకున్న వారు తప్పనిసరిగా వచ్చేనెల అనగా సెప్టెంబర్ 10 లోపల ఆన్లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు. అంతేకాక డీలర్ వద్ద కొన్న వరి విత్తనాలను కూడా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అయితే రైతులు తమ వద్ద ఉన్న విత్తనాన్ని గాని పక్క రైతుల వద్ద నుండి తీసుకున్న విత్తనాన్ని గాని వేసుకున్నట్లయితే స్వంతగా సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ అంజయ్య ప్రధాన శాస్త్రవేత్త కలుపు యాజమాన్య వి విభాగం, డాక్టర్ శ్రీధర్ సిద్ది, డాక్టర్ అరుణశ్రీ, డాక్టర్ వాణిశ్రీ, వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణ్, గ్రామ ఉప సర్పంచ్ రాజ్ కుమార్, 30 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ దత్రపు దేవా కుమార్ కు రెండవసారి బెస్ట్ ఫోటోగ్రాఫర్ గా అవార్డు ప్రకటించిన హైదరాబాద్ యూనివర్సిటీ




**ఉప్పల్,ఆగస్టు21,(ప్రజాజ్యోతి):** గత 15 ఏళ్ల నుండి ఈనాడు ఫోటో జర్నలిస్టుగా సమాజానికి సేవలు అందిస్తున్న దత్రపు దేవకుమార్ కు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవము- 2026 సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ డిపార్ట్మెంట్ ఆఫ్ కమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో దత్రపు దేవకుమార్ కు అవార్డు ను ప్రధానం చేశారు, యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ చెల్లి జనార్ధన రావు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నుండి అవార్డు రెండోసారి అందుకోవడం ప్రత్యేకము, ఫోటో జర్నలిజం లో తనదైన శైలిలో ప్రత్యేకమైన ఫోటోలను తీసి ప్రజా సమస్యలు సామాజిక అన్యాయాలను అణగారిన వర్గాల సమస్యలను తన కెమెరా ద్వారా వెలుగులోకి తెస్తూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్నారు, ప్రజా సమస్యలను సమాజ దృష్టికి తీసుకెళ్లడంలో ఫోటో జర్నలిజం ప్రత్యేక పాత్ర పోషిస్తుందని నమ్మకముతో ఆయన పని చేస్తున్నారు, గత పదిహేను సంవత్సరాలుగా జర్నలిజం రంగంలో ఫోటో జర్నలిస్టుగా తను అందిస్తున్న సేవలకు మరోసారి గుర్తింపు పొందడం పై జర్నలిస్టులు మీడియా ప్రతినిధులు దత్రపు దేవ కుమార్ ను అభినందించారు, ఇదే స్ఫూర్తితో మరిన్ని ప్రజా సమస్యలను కెమెరాలో బంధించి వెలుగులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు,

# తుల్జాపూర్ భవానీ దేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

.శావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు



**బోయిన్ పల్లి,ఆగస్టు21.(ప్రజా జ్యోతి):** శ్రావణ శుక్రవారం సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవానీ దేవి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు.ఆలయ మర్యాదలతో స్వాగతం ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు ఆలయ అధికారులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం వేద పండితులచే వేదాశీర్వచనం అందించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# కేంద్రీయ విద్యాలయంలో ఉద్యోగాలు




**ఆగస్టు 25న ఇంటర్వ్యూలు**

**బోయిన్ పల్లి, ఆగస్టు 21.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ పికెట్‌లోని కేంద్రీయ విద్యాలయంలో వివిధ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పాఠశాల అధికారులు తెలిపారు. ఆగస్టు 25, 2026న ఇంటర్వ్యూలు జరగనున్నాయి. వివిధ పోస్టులకు ఎంపిక పీజీటీ, జియోగ్రఫీ, టీజీటీ--ఇంగ్లిష్, సోషల్ సైన్స్, స్పోర్ట్స్ కోచ్, యోగా కోచ్, కౌన్సిలర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు.ఉదయం 9.30లోపు హాజరు ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో ఆగస్టు 25న ఉదయం 9.30 గంటల్లోపు పికెట్ కేంద్రీయ విద్యాలయంలో హాజరుకావాలని పాఠశాల అధికారులు సూచించారు.

# తుల్జాపూర్ భవానీ దేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

. శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు



**బోయిన్ పల్లి,ఆగస్టు21.(ప్రజా జ్యోతి):** శ్రావణ శుక్రవారం సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవానీ దేవి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు.ఆలయ మర్యాదలతో స్వాగతం ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు ఆలయ అధికారులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం వేద పండితులచే వేదాశీర్వచనం అందించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# జీవో 97ను తక్షణమే రద్దు చేయాలి

**పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనలకు సంపూర్ణ మద్దతు**

**పాలిటెక్నిక్ విద్యను గతంలో మాదిరిగానే టెక్నికల్ ఎడ్యుకేషన్ పరిధిలో కొనసాగించాలి**

**పాలిటెక్నిక్ విద్య పేద,మధ్య తరగతి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు మార్గం**

**తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్**



కోడంగల్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి న్యూస్: తెలంగాణలో పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును అయోమయంలో కి నెట్టేలా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 97ను ఎలాంటి అలసత్వం లేకుండా తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు కోడంగల్ మున్సిపల్ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాలలను గతంలో మాదిరిగానే టెక్నికల్ ఎడ్యుకేషన్ పరిధిలోనే కొనసాగించాలని కోరారు. పాలిటెక్నిక్ విద్య పేద, మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్యతోపాటు ఉన్నత విద్య,ఉద్యోగ అవకాశాలకు బలమైన మార్గమని అన్నారు. విద్యార్థులు,తల్లిదండ్రులు అధ్యాపకులు,విద్యారంగా నిపుణులతో చర్చలు జరుపుకుండా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరైనది కాదన్నారు.విద్యాశాఖ బాధ్యతల నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి గారు ఇకనైనా విద్యార్థుల ఆందోళనలను గుర్తించి విద్యావేత్తలు,నిపుణుల సలహాలు తీసుకుని జీవో నెంబర్ 97 ను వెంటనే ఉపసంహరించుకోవాలి, జీవో నెంబర్ 97 ను తక్షణమే ఉపసంహరించుకోకపోతే పాలిటెక్నిక్ విద్యార్థులు న్యాయబద్ధంగా నిర్వహించే ప్రతి ప్రజాస్వామ్య ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం వారితో కలిసి ఉద్యమిస్తాం!

# ఫోటోగ్రాఫర్ దత్రపు దేవా కుమార్ కు రెండవసారి బెస్ట్ ఫోటోగ్రాఫర్ గా అవార్డు ప్రకటించిన హైదరాబాద్ యూనివర్సిటీ



**ఉప్పల్,ఆగస్టు21,(ప్రజాజ్యోతి):** గత 15 ఏళ్ల నుండి ఈనాడు ఫోటో జర్నలిస్టుగా సమాజానికి సేవలు అందిస్తున్న దత్రపు దేవకుమార్ కు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవము- 2026 సందర్భంగా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ డిపార్ట్మెంట్ ఆఫ్ కమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో దత్రపు దేవకుమార్ కు అవార్డు ను ప్రధానం చేశారు, యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ చెల్లి జనార్ధన రావు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నుండి అవార్డు రెండోసారి అందుకోవడం ప్రత్యేకము, ఫోటో జర్నలిజం లో తనదైన శైలిలో ప్రత్యేకమైన ఫోటోలను తీసి ప్రజా సమస్యలు సామాజిక అన్యాయాలను అణగారిన వర్గాల సమస్యలను తన కెమెరా ద్వారా వెలుగులోకి తెస్తూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్నారు, ప్రజా సమస్యలను సమాజ దృష్టికి తీసుకెళ్లడంలో ఫోటో జర్నలిజం ప్రత్యేక పాత్ర పోషిస్తుందని నమ్మకముతో ఆయన పని చేస్తున్నారు, గత పదిహేను సంవత్సరాలుగా జర్నలిజం రంగంలో ఫోటో జర్నలిస్టుగా తను అందిస్తున్న సేవలకు మరోసారి గుర్తింపు పొందడం పై జర్నలిస్టులు మీడియా ప్రతినిధులు దత్రపు దేవ కుమార్ ను అభినందించారు, ఇదే స్ఫూర్తితో మరిన్ని ప్రజా సమస్యలను కెమెరాలో బంధించి వెలుగులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు,

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్థానిక యువకులు విద్యా సామాగ్రి పంపిణీ

**విద్యార్థులకు అన్ని విధాల సహకరిస్తాం**

**మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉమాశంకర్ అభిమానులు**




తాండూరు ఆగస్టు 22 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పటేల్ ఉమాశంకర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్థానిక యువకులు గ్రామ పెద్దలు స్థానిక పాఠశాల విద్యార్థులకు విద్య సామాగ్రిని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉమాశంకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండలం లోని చంద్రవంచ, చిట్టిగణపూర్ ప్రాథమిక పాఠశాలలు, అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు శనివారం రోజు విద్య సామాగ్రి కిట్లు పండ్లను పంపిణీ చేశామని స్థానిక గ్రామ పెద్దలు యువకులు చెప్పారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆదివారం రోజు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉమాశంకర్ జన్మదిన వేడుకలు ఉన్నందున ఒకరోజు ముందుగానే విద్యార్థులకు విద్యా సామగ్రి కిట్లు, పండ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని స్థానికులు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జయపాల్ రెడ్డి, నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, చంద్రవంచ గ్రామ పెద్దలు పటేల్ జగదీశ్వర్,ఉప సర్పంచ్ ప్రవీణ్ గౌడ్,వెంకట్ రాములు గౌడ్,యువ నాయకులు కుర్వ నర్సిములు, కుర్వ మల్లేష్, తుల్జప్ప, ఈడిగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

# మోడల్ స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా అజ్రాన

పుష్ప గుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులు



**చేవెళ్ల, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా పీజీటీ సివిక్స్ ఉపాధ్యాయురాలు అజ్రాన అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ప్రిన్సిపాల్‌గా పనిచేసిన చిన్నపరెడ్డి పదవీ విరమణ చేయడంతో సీనియార్టీ ప్రాతిపదికన అజ్రానకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. నూతన బాధ్యతలు స్వీకరించిన అజ్రానను జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె నాయకత్వంలో విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణకు మరింత ప్రాధాన్యం లభిస్తుందని విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాల సాధనకు ప్రోత్సాహం అందిస్తూ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల అభివృద్ధికి అజ్రాన కృషి చేయాలని విద్యార్థులు ఆకాంక్షించారు. ఆమె నాయకత్వంలో విద్యాసంస్థ మరింత అభివృద్ధి సాధించాలని కోరుతూ అభినందనలు తెలిపారు.

# బిఎల్‌ఏలు ఎస్ఐఆర్ పై అప్రమత్తంగా పనిచేయాలి -- ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి

**27న గ్రామ సభల్లో ముసాయిదా ఓటర్ల జాబితా పఠనం -- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన సదస్సు**





పంపిణీ

పరిగి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి): ఎస్ఐఆర్ రెండవ దశ కార్యక్రమంలో భాగంగా పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బిఎల్‌ఏల అవగాహన సదస్సు శనివారం పరిగిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. టిపిసిసి ట్రైనింగ్ కమిటీ చైర్మన్, పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ బూత్‌లకు చెందిన బిఎల్‌ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి ఎస్ఐఆర్ రెండవ దశ ప్రక్రియ, ఓటర్ల జాబితా పరిశీలన, బూత్ స్థాయిలో బిఎల్‌ఏల బాధ్యతలు, ప్రజలకు కల్పించాల్సిన అవగాహన తదితర అంశాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం గాంధీ భవన్ ట్రైనర్ రన్ ధీర్ ప్రత్యేక ప్రెజెంటేషన్ ద్వారా ఎస్ఐఆర్ రెండవ దశ పై బిఎల్‌ఏలు, కార్యకర్తలకు సమగ్ర అవగాహన కల్పించారు. ఓటర్ల వివరాల పరిశీలన, ఏ.ఎస్.డి.డి, మ్యాపింగ్, అనామలిస్, సంబంధిత పత్రాల పరిశీలన, అభ్యంతరాలు, ఓటర్ల వివరాల్లో మార్పులు, బూత్ స్థాయిలో చేపట్టాల్సిన చర్యలను ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. పరిగి నియోజకవర్గంలోని 305 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం 73,487 కేసులు ఉండగా, అందులో 8,918 మ్యాపింగ్ కేసులు, 64,569 అనామలిస్ కేసులు ఉన్నట్లు తెలిపారు. వీటిని పరిష్కరించేందుకు రోజుకు సగటున 3,499 కేసులను డీల్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ప్రతి బూత్‌లో బిఎల్‌ఏలు సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

ఎస్ఐఆర్ నోటీసులు అందిన వారు సంబంధిత పత్రాలతో హాజరై వివరణ ఇవ్వాలి ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలు, ఆధారాలతో నిర్ణీత సమయంలో హాజరై తమ వివరణ అందించాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హులైన ప్రతి ఓటరుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బిఎల్‌ఏలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు.

**.....27న గ్రామ సభల్లో డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్**

ఈ నెల 27న ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్‌ను ప్రజల సమక్షంలో చదివి వినిపించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు గ్రామ సభలకు హాజరై తమ పేరు, కుటుంబ సభ్యుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయా లేదా పరిశీలించుకోవాలని, ఏవైనా అభ్యంతరాలు లేదా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**...ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ యువ వికాసం తదితర సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. "ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలి. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. అదే సమయంలో ఎస్ఐఆర్ రెండవ దశ ప్రక్రియలో ప్రతి బూత్‌లో బిఎల్‌ఏలు అవిశ్రాంతంగా, అప్రమత్తంగా పనిచేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా కృషి చేయాలి" అని ఎమ్మెల్యే అన్నారు.

**....త్వరలో గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**

త్వరలోనే పరిగి నియోజకవర్గంలోని గ్రామాల్లో ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి పర్యటించి నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, నాయకులు తప్పనిసరిగా పాల్గొని ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

**...బిఎల్‌ఏలు అవిశ్రాంతంగా పనిచేయాలి**

"ప్రతి అర్హుడి ఓటు ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైనది. ఎస్ఐఆర్ రెండవ దశ పూర్తయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ బిఎల్‌ఏలు అవిశ్రాంతంగా, అప్రమత్తంగా పనిచేయాలి. బూత్ స్థాయిలో ప్రతి ఓటరు వివరాలను పరిశీలిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు కాపాడేలా బాధ్యతగా వ్యవహరించాలి" అని ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధార సింగ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జంగా రెడ్డి, గాంధీ భవన్ ట్రైనర్ రన్ ధీర్తో పాటు నియోజకవర్గంలోని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ కమిటీల చైర్మన్లు, సర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బిఎల్‌ఏలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి....

మహారాజ్ పేట్ సర్పంచ్ వడ్ల సుజాత నరసింహా చారి..




**శంకర్ పల్లి: ఆగస్టు 22( ప్రజా జ్యోతి )** ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని శంకర్ పల్లి మండలం మహారాజ్ పేట్ గ్రామ సర్పంచ్ వడ్ల సుజాత నరసింహ చారి పేర్కొన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో చేవెళ్ల పట్నం మహేందర్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజ్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకొని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వర్షాకాలం ఉన్నందున ఎన్నో రకాల రోగాలు వ్యాపిస్తాయని, వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజు కాచి చల్లార్చిన నీరును సరిగా త్రాగాలని సూచించారు. కాగా పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రి వారు గ్రామీణ ప్రాంతాల పేద ప్రజల కోసం ఎన్నో సేవలు అందించడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్, వార్డు సభ్యులు హరి ముదిరాజ్, కడకంచి లక్ష్మణ్, తూర్పాటి కలమ శ్రీనివాస్, విజయలక్ష్మి , ఆసుపత్రి డాక్టర్లు, విద్య సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్--2026 ప్రక్రియలపై బీఎల్ఓలకు శిక్షణ



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్--2026)ను సమర్థవంతంగా అమలు చేసేందుకు ఆదిబట్ల సర్కిల్--15 పరిధిలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), బీఎల్ఓ పర్యవేక్షకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శంషాబాద్ జోన్ పరిధిలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్--2026కు సంబంధించిన వివిధ దశలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.ప్రత్యేకంగా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలకు ముందు, అనంతరం చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులు వివరించారు. ఓటర్ల ఛాయాచిత్రాల నాణ్యత పరిశీలన, ఓటర్ల వివరాల అనుసంధానంలో తలెత్తే వ్యత్యాసాలు, అనుసంధానం కాని ఓటర్ల గుర్తింపు వంటి అంశాలపై బీఎల్ఓలకు సూచనలు అందించారు.ఏఈఆర్ఓలు బి. సత్యనారాయణరెడ్డి, డీసీ,ఎస్.శ్రీనివాసులు, ఏఎంసీ, బీఎన్కే రమేష్, ఏఎంసీ,ఎన్నికల ఉప తహసీల్దార్ ప్రవీణ్ ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగింది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నోటీసుల జారీ, విచారణకు సంబంధించిన సమాచారం నమోదు, నోటీసులకు స్పందిస్తూ పౌరులు సమర్పించే ధ్రువపత్రాలను ఆన్‌లైన్‌లో పొందుపరచడం వంటి అంశాలను సిబ్బందికి వివరించారు.అలాగే విచారణ సమయంలో తీసిన ఛాయాచిత్రాలు, హాజరు వివరాలను ఆన్‌లైన్ వ్యవస్థలో నమోదు చేసే విధానంపై కూడా శిక్షణ ఇచ్చారు. ప్రతి బీఎల్ఓ తమ పరిధిలోని ఓటర్ల వివరాలను నిశితంగా పరిశీలించి, అనుసంధానంలో లోపాలు ఉన్న కేసులు, అనుసంధానం కాని ఓటర్ల వివరాలు, విచారణ నోటీసులు, పౌరులు సమర్పించే ధ్రువపత్రాలు, విచారణ హాజరు వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని అధికారులు సూచించారు.ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, నిర్దేశించిన గడువులోగా ప్రతి దశను పూర్తి చేయాలని సూచించారు. బీఎల్ఓలు, బీఎల్ఓ పర్యవేక్షకులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయవచ్చని అధికారులు పేర్కొన్నారు.

# ఎక్మాయి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పి. నర్సింలు ఉపాధ్యక్షుడు టి. వెంకట్ రెడ్డి



**బషీరాబాద్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పి. నర్సింలు, ఉపాధ్యక్షుడిగా టి. వెంకట్ రెడ్డి, ఎస్ రాములు, జనరల్ సెక్రెటరీ హైమద్ సాబ్, పి శామప్ప , జైంట్ సెక్రెటరీ పి రాములు , వెంకటయ్య, ట్రెజరర్ నాగరాజు, ఎగ్జిక్యూటివ్ నెంబర్, శ్యామ్, మైలరి, ఎల్లప్ప, గోపాల్, వెంకటమ్మ, స్పోక్ పర్సన్ పాండు, మీడియా ఇన్చార్జ్ శివయ్య,ఎన్నికయ్యారు. శనివారం బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పి. నర్సింలు, ఉపాధ్యక్షుడు టి. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తమను కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు బాడీ మొత్తం గా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, గ్రామ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ మాధవరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శంకరప్ప, పవన్ ఠాకూర్, శ్రీకాంత్, గ్రామ ఉపసర్పంచ్ తప్పుడు వెంకటయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం మధుసూదన్, కాశప్ప ,హైమద్ సాబ్, భీమయ్య మధుసూదన్ రాములు పాండు వెంకటయ్య నాగరాజ్ శ్యామ్ రమేష్ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీలు తేలేకపోతే రైతుల భూములు తిరిగి ఇవ్వాలి

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ డిమాండ్





వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 22(ప్రజా జ్యోతి): ఎన్కతలలో ఏర్పాటు కానున్న 1,100 ఎకరాల మొబిలిటీ వ్యాలీలో కంపెనీలను ఏర్పాటు చేసి స్థానిక రైతులు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ డిమాండ్ చేశారు. కంపెనీలు తీసుకురావడం చేతకాకపోతే రైతుల నుంచి తీసుకున్న భూములను తిరిగి వారికి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. శుక్రవారం సబితా ఇంద్రారెడ్డి, మెతుకు ఆనంద్ ఎన్కతలలోని మొబిలిటీ వ్యాలీ ప్రాంతాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. భూముల విషయంలో రైతుల సమస్యలు, ఆందోళనలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో రైతుల భూములకు తగిన పరిహారం అందించి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. అభివృద్ధి కోసం భూములు తీసుకున్నప్పుడు రైతులకు పరిహారం ఇవ్వడంతో పాటు వారి కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మొబిలిటీ వ్యాలీ పేరుతో రైతుల భూములు తీసుకుని, అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. స్థానికులకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, లేదంటే రైతుల భూములను తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టమైన విజన్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లారని మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. అభివృద్ధి అవసరమే అయినప్పటికీ, రైతుల ప్రయోజనాలు, భూములకు తగిన పరిహారం, వారి కుటుంబాల భవిష్యత్తును కాపాడటం కూడా ప్రభుత్వ బాధ్యతేనని అన్నారు. రైతులకు న్యాయం చేయాలి.. భూములకు తగిన పరిహారం ఇవ్వాలి.. స్థానికులకు ఉపాధి కల్పించాలి.. లేదంటే భూములను తిరిగి ఇవ్వాలి అని వారు డిమాండ్ చేశారు.

# శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న శ్రీ పోచమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..



**శంకర్ పల్లి: ఆగస్టు 22( ప్రజా జ్యోతి )** శంకర్ పల్లి పట్టణంలో అయ్యప్ప స్వామి దేవాలయ సమీపంలో శుక్రవారం నుండి శ్రీ పోచమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు జరుగుతున్నాయి. కాగా శనివారం రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి ఈ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గండిచేర్ల గోవర్ధన్ రెడ్డి, శంకర్ పల్లి పిఎసిఎస్ చైర్మన్, మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బద్దం శశిధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, 6 వ వార్డు వార్డు కౌన్సిలర్ ఉష విజయ్ కుమార్, మహేందర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సత్తిరెడ్డి, కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చదివితే.. ఫలితం పక్కా

క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించాలి

ప్రిన్సిపాల్ డా. కాంచనలత



**చేవెళ్ల, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** క్రమశిక్షణతో చదువుతూ, పరీక్షలకు ముందుగానే ప్రణాళికతో సిద్ధమైతే మంచి మార్కులు సాధించవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత అన్నారు. శనివారం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులకు స్వయంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై, అందించిన స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెమిస్టర్ పరీక్షలకు ముందుగానే సన్నద్ధమై, పాఠ్యాంశాలను నిరంతరం అధ్యయనం చేయాలని సూచించారు. పట్టుదలతో చదువుపై దృష్టి సారించి మంచి ఫలితాలు సాధించి కళాశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్టడీ మెటీరియల్ అందించిన ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బందికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. తమ చదువుకు అవసరమైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇకపై క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై, స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని సెమిస్టర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

# క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన పిఏసి చైర్మన్ గాంధీ




**శేరిలింగంపల్లి,ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృ శ్రీ నగర్ కాలనీ లో జరిగిన మాతృ శ్రీ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...మాతృ శ్రీ నగర్ కాలనీ లో క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,క్రీడల వలన మానసిక ఉల్లాసం ,శారీరక దృఢత్వం లభిస్తుంది అని పిఏసి చైర్మన్ గాంధీ అన్నారు.యువత చదువుతో పాటు క్రీడలను కూడా అలవర్చుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,అనిల్ కావూరి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న ఏడుగురు అరెస్ట్



**బషీరాబాద్, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ విఠల్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. దామర్ చెడ్ గ్రామ శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి చేరుకుని పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పేకాటకు ఉపయోగించిన సామగ్రిని, నగదు రూపాయలు4, 440 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అరెస్టయిన వారిలో బాలకృష్ణ, జమ్లా నాయక్ తండాకు, శ్రీనివాస్, గోపాల్ దామర్ చెడ్, రవి, సునీల్, జమ్లా నాయక్ తండ, లావా కుమార్, వెంకటేష్, దామర్ చెడ్, ఇట్టి వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

# శంకర్ పల్లి ఐకెపి భవనంలో పేదరిక నిర్మూలన సంస్థ 18వ సర్వసభ్య సమావేశం..

ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్..



**శంకర్ పల్లి: ఆగస్టు 22( ప్రజా జ్యోతి)** శంకర్ పల్లి లోని ఐకెపి భవనంలో శనివారం పేదరిక నిర్మూలన సంస్థ 18వ సర్వసభ్య సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. సభ్యులు ఎజెండా రిపోర్టును చదివి వినిపించారు. సంఘంలోని ఉత్తమ ప్రతిభ కనబరిచిన సభ్యులకు సన్మానాలు, అవార్డులు అందజేశారు. నూతన సంఘాలకు రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రుణాలు పొందిన మహిళా సంఘాల మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, మండల ఏపీ రవీందర్, సీసీలు పాల్గొన్నారు.

# బోడుప్పల్ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు

అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి

రామోల శ్రవణ్ కుమార్

బోడుప్పల్ టీఎన్ఎస్ అధ్యక్షులు రామోల శ్రవణ్ కుమార్



**ఉప్పల్,ఆగస్టు22(ప్రజాజ్యోతి)** మల్కాజిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు, భక్తులకు బోడుప్పల్ టీఎన్ఎస్ అధ్యక్షులు రామోల శ్రవణ్ కుమార్ పవిత్ర బోనాల పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నాడు అత్యంత వైభవంగా జరగబోయే ఈ శ్రావణ బోనాల మహోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ. బోడుప్పల్ డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, శ్రీ అమ్మవారు ప్రజలందరిపై తమ చల్లని చూపు నిలపాలని కోరుకుంటున్నాను," అని తెలిపారు. భక్తులందరూ పండుగను భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని, ఆలయ కమిటీ నిర్వాహకులు యంత్రాంగానికి సహకరిస్తూ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# గంగారంలో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం



**శేరిలింగంపల్లి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** సేవే పరమావధిగా పనిచేస్తున్న హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంగారంలోని హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నిరుపేదలు, వృద్ధులు, కూలీలు సుమారు 3500 మందికి పైగా అన్నదానం చేశారు.పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఆకలితో ఎవరూ నిద్రపోకూడదు అనే ఉద్దేశంతోనే ప్రతి శనివారం అన్నదానం చేస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం అని తెలిపారు.స్థానిక ప్రజలు హోప్ ఫౌండేషన్ సేవలను అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో ఘనంగా చిరంజీవి 71వ జన్మదిన వేడుకలు

**జనసైనికులు, మెగా అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు**




**అల్వాల్, ఆగస్టు 22 ( ప్రజా జ్యోతి)** మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ అల్వాల్ సర్కిల్ ఇన్‌చార్జ్ రనమన శ్రీనివాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు జనసైనికులు, చిరంజీవి, పవన్ కల్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ అభిమానాన్ని చాటుకున్నారు. చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నినాదాలు చేశారు. మెగాస్టార్ చిరంజీవి సినీ రంగంలో తనదైన ముద్ర వేసుకోవడంతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలిచారని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. చిరంజీవి కళారంగంలో అంచెలంచెలుగా ఎదిగి కోట్లాది మంది అభిమానుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని, ఆయన జన్మదిన వేడుకలను అభిమానులతో కలిసి నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ప్రజా సేవ, సామాజిక బాధ్యత పట్ల చిరంజీవి చూపిన చొరవ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అల్వాల్ సర్కిల్ పరిధిలోని జనసైనికులు, మెగా అభిమానులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం సందడిగా సాగింది. ఈ సందర్భంగా అభిమానులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో టీ. ఫణీందర్ రెడ్డి, షామ్ ప్రసాద్, బి. షామ్రావు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, వంశీ, ప్రభాకర్, జేఎం వేణు, రాజ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# ఇళ్లు కూల్చడం.. భూములు లాక్కోవడంబి ఇదేనా మీరు తెచ్చిన మార్పు..

**రాష్ట్ర ప్రజలు ప్రశాంతంగా ఉండటం మీకు ఇష్టం లేదా..?**

**రేవంత్ సర్కారు తీరుపై బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ జూటూరు కీర్తిరెడ్డి ఫైర్**

**ప్రజలు కోరుకున్న మార్పు ఇది కాదని సెటైర్**

**22ఏ తప్పిదాలకు ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత**

**పేదల భూములు లాక్కోవాలని చూస్తే ఊరుకోం**

**తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని స్పష్టం**

**శేరిలింగంపల్లి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** 22 ఏ పేరుతో ప్రభుత్వం భారీ భూకుంభకోణానికి తెరలేపిందన్నారు బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ జూటూరు కీర్తి రెడ్డి. ఇటీవల 22 ఏ చుట్టూ తలెత్తుతున్న వివాదాలు, ప్రభుత్వం నాలుక్కరుచుకోవడంపై ఆమె సెటైర్లు వేశారు. ఈమేరకు శనివారం జూబ్లీహిల్స్ లోని తన కార్యాలయం నుంచి ఓ మీడియా ప్రటకన విడుదల చేశారు. రియల్ ఎస్టేట్ అంటే రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డి అంటే రియల్ ఎస్టేట్ అని ఈ 22ఏ వ్యవహారంతో మరోసారి స్పష్టంగా రుజువైందన్నారు జూటూరు కీర్తి రెడ్డి. ఆరు గ్యారంటీలంటూ ప్రజల్ని మోసం చేసి సీఎం సీటెక్కిన రేవంత్ రెడ్డి.. అందిన కాడిని భూములు కాజేస్తున్నారని ఆరోపించారామె. సెటిల్మెంట్లు, దందాలు ఆయనకు అలవాటే అన్న కీర్తిరెడ్డి... మేము ముందు నుంచి చెబుతున్నట్లే రాష్ట్రంలో సీఎం అయ్యాక రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరతీశారన్నారు. మొన్న హైడ్రా.. ఇప్పుడు 22ఏ.. ఇదే మీరు తెచ్చిన మార్పు..? అని రేవంత్ రెడ్డి సూటిగా ప్రశ్నలు సంధించారు కీర్తి రెడ్డి. మార్పు తెస్తామన్న ముఖ్యమంత్రి మరీ ఇంత అధ్వాన్నమైన మార్పు తీసుకొస్తారని ఏనాడూ ఊహించలేదన్నారు. ప్రభుత్వ భూములు కాపాడతామంటూ మొన్నటి వరకు హైడ్రా పేరుతో పేదల ఇళ్లపై బుల్డోజర్లు ఎక్కించిన రేవంత్ రెడ్డి.. 22 ఏ నిషేధిత జాబితా పేరితో పేదలు, సామాన్యుల భూములను నిషేధిత భూములుగా పరిగణిస్తూ భూ కుంభకోణానికి తెరతీశారని మండిపడ్డారు.పాలనలో రేవంత్ రెడ్డి తీరు చూస్తుంటే అనుభవలోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అమలుకు నోచని హామీలు, తప్పుని తేలితే..అధికారులను బాధ్యులను చేయడమే ఇందుకు నిదర్శనం అన్నారు.

బీఆరెస్ బాటలోనే..కాంగ్రెస్..

గత పదేళ్లు ప్రాజెక్టుల పేరుతో గత బీఆరెస్ ప్రభుత్వం ప్రజల సొమ్మును, ప్రభుత్వ భూములను కాజేస్తే.. ఇప్పుడొచ్చిన రేవంత్ కూడా అదే బాటలో నడుస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక అష్టకష్టాలు పడుతున్న మీపై ప్రజల్లో నమ్మకం కోల్పోయామని తెలిసే.. అందిన కాడికి దోచుకుంటున్నారన్నారు. మాట్లాడితే హైదరాబాద్ అభివృద్ధి ఫ్యూచర్ సిటీ, మూసీ సుందరీకరణ అంటూ గప్పాలు కొడుతున్న మీరు.. ఏ లెక్కల నిరుపేదల భూములను 22ఏలో చేర్చాలో చెప్పాలి.

బిగ్ బ్రదర్స్.. భూపందేరం...

రాష్ట్రంలో ఈ భూ కుంభకోణం బిగ్ బ్రదర్స్ పనేనన్నారు కీర్తిరెడ్డి. మంత్రి పొంగులేటికి తన శాఖ పనితీరుపై అవగాహన లేదు అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. తప్పులు దొర్లిన మాట వాస్తవమే అంటూ సారీ చెబితే సరిపోతుందా..? అధికారులను బాధ్యులను చేసి మీరు తప్పించుకుంటారా..? నీట్ విషయంలో కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేసి ధర్నాలు చేసిన రేవంత్ రెడ్డి... తన సొంత ప్రభుత్వంలో తప్పు జరిగిందని మంత్రులు మాట్లాడుతుంటే.. వారిని రాజీనామా ఎందుకు చేయించరో సమాధానం చెప్పాలి. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేని ప్లాన్ లో భాగమేనన్నారు.

నీలాగే నీలిగి.. ఫామ్ హౌస్ కు పరిమితమైందు...

గత పదేళ్లు కేసీఆర్ కూడా నీలాగే అధికారాన్ని అడ్డం పెట్టుకుని కోకాపేటలో 100 కోట్లకు ఎకరం అంటూ వేల కోట్లు పోగేసుకున్న కేసీఆర్ ఇప్పుడు ఫామ్ హౌజ్ లో ఉన్నారు. ఇప్పుడు నువ్వొచ్చి ఉన్నదంతా ప్రభుత్వ భూమే.. నేను రాజు.. నేనే మంత్రి మరో 10 ఏళ్లు నేనే ఉంటానంటే ప్రజలు చూస్తూ ఊరుకోరు.. మీకూ కేసీఆర్ గతే పడుతుందన్నారు.మీరేం చేశారని మరో 10 ఏళ్లు అధికారంలో ఉంటారు.రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు జూటురు కీర్తి రెడ్డి. మాట్లాడితే మరో 10 ఏళ్లపాటు మేమే అధికారంలో ఉంటామంటున్న రేవంత్ రెడ్డి... ఏ ధీమాతో చెబుతన్నారో సమాధానం చెప్పాలన్నారు.- ఇచ్చిన 6 ఆరు గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు చేశారా..?, నిరుద్యోగులకు 4000 భృతి ఇచ్చారా..?, ఫీజు రీయంబర్స్ మెంట్ ఇచ్చారా..? , పూర్తిస్థాయిలో రుణమాఫీ చేశారా..? మహిళలకు తులం బంగారం ఇచ్చారా..? , 2500 భృతి ఇచ్చారా..?, మరి మరేం ఇచ్చారని మీమ్మల్ని ప్రజలు మరోసారి గెలిపించాలి.అందినకాడికి దోచుకో.. అసరమైనన్ని సంచులు ఢిల్లీకి మోసుకుపో.. ఇదే కదా మీరు చేస్తున్నది.

సమస్య మీ వరకు వస్తే.. ఎస్కేప్...

సమస్యలు వచ్చిందంటే దాని నుంచి పారిపోయే వారు నాయకుడే కాదు.. కానీ ఇక్కడున్న రేవంత్ రెడ్డి మాత్రం.. సమస్య ఏదొచ్చినా.. అధికారులను బద్నాం చేయడమే లక్ష్యంగా



పెట్టుకున్నారు. మొన్నకళ్యాణ లక్ష్మీ ఆగిపోతే.. అధికారుల తప్పంటారు, ఇవాళ 22 ఏలో సీఎం ఇంటిని చేర్చితే అధికారులదే తప్పు, అవినీతి ఆరోపణలు వస్తే అధికారులపై నెట్టేస్తారు.. అసలు కుర్చీలో ఉన్నదే మీరు కదా..? మీ ప్రభుత్వంలో మీకు తెలియకుండా ఇవన్నీ జరుగుతాయా..? అదే నిజమైతే మీకు అడ్మినిస్ట్రేషన్ పై పట్టులేదన్నట్లే కదా..?

మీకు పాలన చేతకావడం లేదు...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదు. ఆ విషయం స్పష్టంగా కనిపిస్తోంది. పూటకోట మాట, రోజుకో తుగ్లక్ నిర్ణయంతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారన్నారు. మాది ప్రజా ప్రభుత్వం అని పేపర్ లలో బ్యానర్లు, యాడ్లు వేయించుకోవడం తప్ప మీరు చేసింది... చేస్తున్నది ఏమున్నది.

తెలంగాణలో ఇక ఆల్టర్నేట్ మేమే...

తెలంగాణలో ఆల్టర్నేట్ బీజేపీ నే అన్నారు కీర్తి రెడ్డి. గత పదేళ్ల బీఆరెస్ పాలన చూశారు, - ఈ రెండేళ్లు కాంగ్రెస్ పాలనచూసిన ప్రజలు బీజేపీని గెలిపించేందకు సిద్ధంగా ఉన్నారు. అభివృద్ధి కేవలం బీజేపీతోనే అంటున్నారు.

అధికారంలోకొస్తే.. అందరి లెక్కలు తేలుస్తాం...

మేము అధికారంలోకొస్తే.. మీలా ఏపార్టీతో లోపాయికారి ఒప్పందం పెట్టుకోమన్న కీర్తిరెడ్డి. అందిరి లెక్కలు తేలుస్తాం.. ఒక్కొక్కరి భరతం పడతామన్నారు. రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్న బంగారు తెలంగాణగా తీర్చి దిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.

# ఆదర్శంగా దోర్నాల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జన్మదినం పురస్కరించుకొని వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ**

**వాహనదారులకు హెల్మెట్ ఉంటేనే ప్రాణాలకు రక్ష**

**తలకొండపల్లి సిఐ జానకిరామ్ రెడ్డి**

**తలకొండపల్లి,ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రంలో సీఐ జానకిరాం రెడ్డి,ఎస్ఐ శేఖర్ లతో కలిసి తలకొండపల్లి గ్రామ నాయకులు దోర్నాల వెంకటేశ్వర్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా హెల్మెట్ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు.రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు తన జన్మదినాన్ని పురస్కరించుకొని ద్విచక్ర వాహనదారులకు,జర్నలిస్టులకు హెల్మెట్ లను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...ప్రాణానికి హెల్మెట్ ఎంతో ముఖ్యమని,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సీఐ జానకిరాం రెడ్డి సూచించారు.రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుండి బయటపడే అవకాశం ఉందన్నారు.యువత వేగానికి బానిసై



ప్రమాదాలకు గురవుతున్నారని,తల్లిదండ్రులు తమ పిల్లలకు హెల్మెట్ యొక్క ఆవశ్యకతను తెలియజేయాలన్నారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని హితవు పలికారు.దోర్నాల వెంకటేశ్వర రెడ్డి తన జన్మదిన వేడుకలకు వేల రూపాయలు ఖర్చు చేసే బదులు ఇలా సామాజిక అవగాహన కలిగించే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని సీఐ కొనియాడారు.దోర్నాల వెంకటేశ్వర్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు యువతకు



ఆదర్శమని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలతో సమాజంలో మార్పు వస్తుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విష్ణువర్ధన్ రెడ్డి,బిజెపి మండల అధ్యక్షులు తిరుమణి రవి గౌడ్, చంద్రధన మాజీ సర్పంచ్ భిక్కి కుమార్,మాజీ ఎంపిటిసి హేమరాజు,బీజేవైఎం రాష్ట్ర నాయకులు నీలకంఠం పాండు,మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్,నాయకులు దేవిడ్,శేఖర్ రెడ్డి,ఎండీ. ఆరీఫ్,పాండు,పోతుగంటి మహేష్,యాదయ్య,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ ఒగ్గుమల్లయ్య పరామర్శించిన.మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్ చంద్రప్రియ.



**మోమిన్ పేట్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి** మొరంగపల్లి గ్రామంలో ఈరోజు మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ కూతురు మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఏ చంద్రప్రియ శనివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. సమయానికి మందులు వాడుకో అని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ధైర్యంగా ఉండాలని ఆమె భరోసా ఇచ్చారు. అలాగే రాగన్న నరసింహారెడ్డి ఇటీవల యాక్సిడెంట్ కు గురై నందుకు మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ కూతురు మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఏ చంద్రప్రియ కుటుంబాన్ని పరామర్శించారు. సమయానికి మందులు వాడి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మన చంద్ర ఫౌండేషన్ సభ్యులు బి బుచ్చిరెడ్డి, పులి గారి వెంకటయ్య, పట్లోళ్ల కృష్ణారెడ్డి, మంగళ్ కుంట్ల వేణు వర్ధన్ రెడ్డి, మాణిక్యం చారి, మాణిక్యం, శ్రీనివాస్, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మత్తుకు దూరంగా ఉండండి.. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి

**విద్యార్థులకు మోమిన్‌పేట్ ఎస్సై భరత్ భూషణ్ సూచన**




**మోమిన్‌పేట్. ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు మోమిన్‌పేట్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "నషాముక్త్" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై భరత్ భూషణ్ మాట్లాడుతూ విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక దుష్ప్రభావాలను వివరించి, మత్తు పదార్థాలకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలు, బాల నేరాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఒటీపీలు, పిన్‌లు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని అనుమానాస్పద లింకులను తెరవవద్దని విద్యార్థులకు సూచించారు. ఇటీవల జరిగిన ప్రిన్సిపాల్ రూపారెడ్డి కేసు దర్యాప్తులో బాల నేరస్థులు ఉన్న నేపథ్యంలో, బాల నేరాల పట్ల కూడా విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యపై దృష్టి సారించి, మాదకద్రవ్య రహిత, సైబర్ సురక్షిత, నేరరహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మోమిన్‌పేట్ పోలీసులు కోరారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు ఉచిత కుట్టుమిషన్ ను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బండ విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు.



**ఆగస్టు 22 ప్రజా జ్యోతి)** శనివారం నాడు మోమిన్ పేట్ మండలం పరిధిలో ని టేకులపల్లి రైతు వేదికలో మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో కుట్టుమిషన్ కేంద్రానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఉచిత కుట్టుమిషన్ కేంద్రానికి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఒక విడుతలో 30 మంది చొప్పున మహిళలకు నెల రోజుల పాటు శిక్షణ ను నైపుణ్యం కలిగిన వారితో నేర్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమం ఉపసర్పంచ్ అస్లాం.మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య లక్ష్మి.మండలం వ్యవసాయం అధికారి రామ కృష్ణ రెడ్డి. ఏపీఎం మధుకార్. ఏవోఓ పెంటయ్య.ఐకేపీ సిబ్బంది నాగయ్య. వెంకటయ్య. గోవర్ధన్.మాజీ ఉపసర్పంచ్ పాషా.మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ ఒగ్గుమల్లయ్య పరామర్శించిన.మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్ చంద్రప్రియ.



**మోమిన్ పేట్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి** మొరంగపల్లి గ్రామంలో ఈరోజు మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ కూతురు మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఏ చంద్రప్రియ శనివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. సమయానికి మందులు వాడుకో అని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ధైర్యంగా ఉండాలని ఆమె భరోసా ఇచ్చారు. అలాగే రాగన్న నరసింహారెడ్డి ఇటీవల యాక్సిడెంట్ కు గురై నందుకు మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ కూతురు మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఏ చంద్రప్రియ కుటుంబాన్ని పరామర్శించారు. సమయానికి మందులు వాడి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మన చంద్ర ఫౌండేషన్ సభ్యులు బి బుచ్చిరెడ్డి, పులి గారి వెంకటయ్య, పట్లోళ్ల కృష్ణారెడ్డి, మంగళ్ కుంట్ల వేణు వర్ధన్ రెడ్డి, మాణిక్యం చారి, మాణిక్యం, శ్రీనివాస్, రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# బంగారు గొలుసు దొంగ అరెస్ట్..

పని ఇప్పిస్తానని మహిళను నమ్మించి చోరీ పాల్పడ్డ వ్యక్తి

48 గంటల్లో దొంగను పట్టుకున్న ఆదిభట్ల పోలీసులు

అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్న ఏసీపి ప్రదీప్ కుమార్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 22 ప్రజా జ్యోతి:** కూలి పని ఇప్పిస్తానని మహిళను నమ్మించి, నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఆమె వద్దనున్న బంగారు గొలుసును ఎత్తుకెళ్లిన ఘటనలో, నిందితుడిని ఆదిభట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు గజ్జ విజయ్‌కుమార్ గౌడ్‌గా పోలీసులు గుర్తించారు. ఈ కేసు వివరాలను ఆదిభట్ల ఏసీపీ ప్రదీప్‌కుమార్ రెడ్డి, సీఐ రమేష్ మీడియా సమావేశంలో వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 20న వనస్థలిపురం ఎన్జీవో కాలనీ కూలీల అడ్డా వద్ద మంగమ్మ అనే మహిళను విజయ్‌కుమార్ సంప్రదించాడు. మన్నెగూడ సమీపంలో మేస్త్రీ పని ఉందని, మంచి కూలి డబ్బులు ఇస్తానని నమ్మించాడు. అనంతరం ఆమెను తన మోటార్‌సైకిల్‌పై ఎక్కించుకుని ఆదిభట్ల ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు పక్కనున్న నిర్మానుష్య ప్రాంతానికి చేరుకున్న అనంతరం అక్కడ పని చేయాలని మహిళను బెదిరించి, ఆమె మెడలో ఉన్న సుమారు 12 గ్రాముల బంగారు గొలుసును బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితురాలి ఆదిభట్ల పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారని, బొంగులూరులో ఒక బంగారు షాపులో నగలు విక్రయిస్తుండగా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి బంగారు గొలుసుతో పాటు నేరానికి ఉపయోగించిన మోటార్‌సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీపీ ప్రదీప్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. ప్రజలు అపరిచిత వ్యక్తులు చెప్పే ఉద్యోగ, కూలీ పనుల మాటలను నమ్మి నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ సూచించారు.

# అక్టోబర్ 8 నుంచి నగరంలో ఆర్చరీ ప్రీమియర్ లీగ్




**హైదరాబాద్, ఆగస్ట్ 22 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్‌లో అక్టోబర్ 8 నుంచి 11 రోజుల పాటు జరిగే ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) రెండో సీజన్‌లో అమెరికా స్టార్, పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత కేసీ కౌహోల్డ్ అరంగేట్రం చేయనుందని ఏపీఎల్ డైరెక్టర్ అనిల్ కామినేని శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 10 దేశాలకు చెందిన 12 మంది అంతర్జాతీయ స్టార్ ఆర్చర్లు పోటీపడనున్నట్లు చెప్పారు. మెటె గాజోజ్, అలెజాండ్రా వాలెన్సియా, అలెజాండ్రా ఉస్కియానో, మార్కస్ డి అల్మేడా, మైక్ స్లోసర్, ఆండ్రియా బెసెరా, ఎలా గిబ్సన్, మథియాస్ ఫులెర్టన్, మతియాస్ గ్రాండే, ఎలియా కనాల్స్ తదితరులు బరిలో నిలవనున్నారని తెలిపారు. ఆరు ఫ్రాంచైజీల్లో మొత్తం 48 మంది ఆర్చర్లు పాల్గొంటారని తెలిపారు. అంర్జాతీయ స్టార్ ఆర్చర్ల రాకతో భారత్ ప్రపంచ ఆర్చరీ క్యాలెండర్‌లో కీలక వేదికగా ఎదుగుతోందని పేర్కొన్నారు.

# అంజయ్య నగర్ లో ఏడంతస్తుల భవనం నేలమట్టం

ఘటన స్థలానికి చేరుకున్న పీఏసీ చైర్మన్ గాంధీ, మున్సిపల్ కమిషనర్ జి సృజన ఐఏఎస్

**శేరిలింగంపల్లి,ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీ లో నాలను అనుకుని అక్రమంగా తక్కువ స్థలంలో ఏడు అంతస్తులతో నిర్మిస్తున్న భవనం ప్రమాదవశాత్తు ఒక్కసారిగా కుప్పకూలింది.... విషయం తెలియగానే సంఘటన స్థలానికి సీఎంసి కమిషనర్ సృజన, హైడ్రా కమిషనర్ రంగనాథ్,జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, డీసీపీ రీతి రాజ్,తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, సీసీపీ వెంకన్న ఎన్ డిఆర్ఎఫ్, హైడ్రా,టౌన్ ప్లానింగ్, సీఎం విభాగం అధికారులతో కలసి హుటాహుటిన చేరుకొని,సంఘటన స్థలాన్ని పరిశీలించిన,సహాయక చర్యల్లో పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.... భవనం ఆకస్మాత్తుగా కూలిపోవడం చాలా దురదృష్టకరమైన విషయం అని,చాలా బాధాకరం అని, నిర్లక్ష్యంగా నిర్మాణం చేపట్టిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తు లో ఇటువంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నిర్లిప్తతను వదలలని,అనుమతుల పై స్పష్టత కలిగి ఉండాలని, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని,సహాయక చర్యల్లో వేగం పెంచాలని,తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు పిఎసి చైర్మన్ గాంధీతెలియచేశారు. యజమాని,బిల్డర్ల అత్యాశ వలన అక్రమంగా నిర్మించిన భవనం కూలిపోవడం జరిగినది అని, దీని వలన పక్కనే ఉన్న నిర్మాణాలు సైతం పాక్షికంగా కూలిపోయాయి అని,ఇద్దరు మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం అని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను అని,వారికి ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధూల్‌పేట్‌లో జిల్లా ప్రొహిబిషన్ ఢ ఎక్సైజ్ అధికారి ఆకస్మిక తనిఖీ

ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కె విజయభాస్కర్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** ధూల్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్‌ను జిల్లా ప్రొహిబిషన్ ఢ ఎక్సైజ్ అధికారి కె. విజయభాస్కర్ శనివారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని క్రైమ్ ఫైళ్లను, స్వాధీనం చేసుకున్న గంజాయి,వాహనాలను పరిశీలించారు.
అనంతరం అప్పట్లో గంజాయి విక్రయాలకు పాల్పడినట్లు గుర్తించిన వ్యక్తుల ఇళ్లను బలరాం గల్లీ, యతీంఖానా, కరీబౌలి, మగర కమాన్, బడా బంగ్లా తదితర ఎగువ ధూల్‌పేట్ ప్రాంతాల్లో తనిఖీ చేశారు.ధూల్‌పేట్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న గంజాయి రహిత పరిస్థితులను కాపాడేందుకు అధికారులు,సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారి సూచించారు.ఎవరైనా గంజాయి విక్రయాలు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీల్లో ఎస్ హెచ్ ఓ మధుబాబు, ఇన్‌స్పెక్టర్ జి. గోపాల్,ఎస్ఐలు సైదులు,విష్ణు,ఉమా మహేశ్వర్, లలితతో పాటు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల పాస్టర్ల నూతన కమిటీ ఎన్నిక

**యాచారం, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని టెంట్ మినిస్ట్రీ ఆవరణలో మండల పాస్టర్ల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సంజీవ, ఉపాధ్యక్షులుగా డానియల్, కార్యదర్శిగా జగన్, సహాయ కార్యదర్శిగా ఇర్మియా, కోశాధికారిగా ప్రభాకర్, సభ్యులుగా ఫ్రాన్సిస్, గౌరయ్యతో పాటు సలహాదారులుగా ఎంజె. సామెల్ ను ఎన్నుకున్నారు. మండల కమిటీ తీర్మానం ప్రకారం ఎన్నుకున్న కమిటీ రెండేళ్ల వ్యవధి వరకు కొనసాగుతుందన్నారు. క్రైస్తవ సంఘాలను మరింత బలోపేతం చేయడంతో పాటు ఐక్యతను పెంపొందించేలా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు చెప్పారు.

# పరమేశ్వర్ రెడ్డి కి బోనాల ఉత్సవాల ఆహ్వానం



**ఉప్పల్, ఆగస్టు22,ప్రజాజ్యోతి** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కి శనివారం ఉప్పల్ లోని ఆయన నివాసంలో నియోజకవర్గ పరిధిలోని కుషాయిగూడ మార్కెట్ లో మిర్పెట్ హెచ్ బి కాలనీ డివిజన్ లో మల్లాపూర్ లో పలు దేవాలయాల కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శ్రవణ మాస బోనాల మహోత్సవాలు, ఫలహార బండి ఊరేగింపులకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వానించారు.. మల్లాపూర్,నాచారం కాంగ్రెస్ నాయకులు పరమేశ్వర్ రెడ్డి ని కలిసి,కాలనీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ సబెరా కాలనీ వాసులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కోరారు ఈ సందర్భంగా కాలనీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన అభివృద్ధి పనులు ప్రారంభించాలని కోరారు.పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఉప్పల్ శేషసాయి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీ లోని పలు సమస్యలపై మర్యాదపూర్వకంగా కలిసి పరిష్కరించాలని కోరారు. అనంతరం పలువురు తమ కుటుంబ శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆయనకు అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు

# అలియాబాద్ లో ఫిల్టర్ కాఫీ హోటల్ ప్రారంభం

హాజరైన మున్సిపల్ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్



**శామీర్‌పేట్, ఆగస్టు 22,(ప్రజాజ్యోతి)** అలియాబాద్ మున్సిపల్ ప్రధాన చౌరస్తా వద్ద 'హిల్స్ ఆఫ్ చిక్మంగళూరు ఫిల్టర్ కాఫీ' హోటల్ ను అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కమటం శిరీష కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి శనివారం ప్రారంభించారు. హోటల్ నిర్వాహకులు రెడ్డి నరేందర్ రెడ్డి, అరుణ్ కుమార్, బాలాజీ లు హోటల్ ను నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కమటం శిరీషా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఇలాంటి గ్రాండ్ హోటల్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పరిశుభ్రతతో పాటు రుచికరమైన, నాణ్యమైన వంటకాలను వినియోగదారులకు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు. హోటల్ వ్యాపారంలో యజమానులు అంచలంచెలుగా ఎదగాలని, ఇలాంటి హోటల్ బ్రాంచ్ లను మరిన్ని నెలకొల్పాలని కోరుకున్నారు. ఆనంతరం హోటల్ నిర్వాహకులు ముఖ్య అతిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. హోటల్ ప్రారంభోత్స కార్యక్రమంలో మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కన్ రెడ్డి మాలతి మాధవరెడ్డి, కౌన్సిలర్లు జశ్వంత్ రెడ్డి, ముద్దం సుధాకర్ రెడ్డి, నాయకులు తూము శ్యామ్, మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి, కోదూరి అశోక్, నేమురి రాంప్రసాద్ గౌడ్, సాయికృష్ణ, శ్రేయోభిలాషులు, బంధువులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులు

జీవితాంతం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి

సిపిఐ రాష్ట్ర నాయకులు కావలి నర్సింహా



**ఇబ్రహీంపట్నం ఆగస్టు 22 ప్రజా జ్యోతి:** సీపీఐ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం సీపీఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కావలి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు కావలి నర్సింహా మాట్లాడుతూ... సురవరం సుధాకర్ రెడ్డి జీవితాంతం ప్రజా సమస్యలపై, పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ప్రజా నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ మరింతగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు పోచమోని నీలమ్మ, శివరాల లక్ష్మయ్య, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యదర్శి బండి నర్సింహా, ఏఐటీయూసీ నాయకులు ములుగు నర్సింహా, మండల సహాయ కార్యదర్శి సూర్యం, జంగిలి నర్సింహా, గుండ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా రైతుల సమస్యలపై యోగేంద్ర యాదవ్ కు నివేదిక

వినతి ఇచ్చిన ఫార్మా ఉద్యమ సమన్వయకర్త సరస్వతి

మొదటి నుంచి పరిశ్రమల్ని వ్యతిరేకిస్తున్న రైతులు

ఫార్మా ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులతో రైతులపై ప్రభావం

రైతులకు పూర్తిగా మద్దతిస్తామన్న యోగేంద్ర యాదవ్



**యాచారం, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** ఫార్మా, ఫ్యూచర్ సిటీ భూ భాదిత గ్రామాల్లో ఫార్మా ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులతో జరిగే పరిణామాలను, తలెత్తే ఇబ్బందుల దృష్ట్యా సమస్యల నివేదికను అందజేస్తున్నట్లు ఫార్మాసిటీ ఉద్యమ సమన్వయకర్త కవుల సరస్వతి తెలిపారు. శనివారం ఆమె స్వరాజ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు భారత్ జోడో ఉద్యమ జాతీయ కన్వీనర్ యోగేంద్ర యాదవ్ ను కలసి ఫార్మా, ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులతో రైతులపై పడుతున్న ప్రభావంపై జులై ఐదున తాడిపర్తిలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ నివేదికతోపాటు వినతిపత్రం అందించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ రైతులను మోసం చేసిందన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఏర్పాటు చేయవద్దని మొదటి నుంచి ఇక్కడి రైతులు ప్రజలు ఆందోళన చేస్తున్నారని అయినా గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను విస్మరిస్తూ వస్తున్నాయని నివేదికలో తెలిపారు. పైపెచ్చు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ బలవంత భూసేకరణకు పాల్పడుతున్నారని పోలీసులు, అధికారులు రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మాట ఇచ్చి మోసం చేసిందని నివేదికలో విన్నవించారు. రైతులకు ఇచ్చిన మాట మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరారు. రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వని ప్రభుత్వాలు ఉన్నా లేకున్నా ఒకటేనని విమర్శించారు. ఈ విషయమై యోగేంద్ర యాదవ్ సానుకూలంగా స్పందించారు. రైతులకు పూర్తి మద్దతు ఇస్తామని యోగేంద్ర యాదవ్ హామీ ఇచ్చారు.

# వాక్ ఫ్రీ వారాంతపు ఆక్రమణల తొలగింపు డ్రైవ్

సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ జి సృజన






**శేరిలింగంపల్లి,ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) వారాంతపు వాక్ ఫ్రీ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, మూడు జోన్లలో గుర్తించిన ప్రాంతాల్లో ఆక్రమణల తొలగింపు డ్రైవ్ చేపట్టింది.ఈ చర్యల ద్వారా రోడ్లు, ఫుట్‌పాత్‌లు మరియు ప్రజా ప్రదేశాలను తిరిగి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ డ్రైవ్‌లో మొత్తం 16.55 కిలోమీటర్ల పరిధిలో 243 ఆక్రమణలను తొలగించారు. జోన్ వారీ వివరాలు...శేరిలింగంపల్లి జోన్ -- 5.75 కి.మీ । 108 ఆక్రమణలు తొలగింపు
నార్సింగి -- 20 । పటాన్‌చెరు -- 25 । అమీన్‌పూర్ -- 13 । మియాపూర్ -- 15 ।శేరిలింగంపల్లి -- 35 కూకట్‌పల్లి జోన్ -- 3.8 కి.మీ । 13 ఆక్రమణలు తొలగింపు
మూసాపేట్ -- 13 మిగిలిన సర్కిళ్లలో గుర్తించిన ఇతర ప్రాంతాల్లో పోలీసు బలగాలు అందుబాటులో లేకపోవడంతో డ్రైవ్‌ను తదుపరి తేదీలకు వాయిదా వేశారు.
కుత్బుల్లాపూర్ జోన్ -- 7 కి.మీ । 122 ఆక్రమణలు తొలగింపు
చింతల్ -- 15 । జీడిమెట్ల -- 18 । కొంపల్లి -- 12 । గాజులరామారం -- 20 । నిజాంపేట్ -- 16 । దుండిగల్ -- 18 । మేడ్చల్ -- 23
ఆక్రమణల తొలగింపుతో పాటు, తొలగించిన ప్రాంతాల్లో తిరిగి ఆక్రమణలు జరగకుండా సీఎంసీ బృందాలు నిరంతరం పర్యవేక్షించనున్నాయి. రోడ్లు, ఫుట్‌పాత్‌లు,ప్రజా ప్రదేశాలు ప్రజల వినియోగానికి అందుబాటులో ఉండేలా చర్యలు కొనసాగుతాయి.సైబరాబాద్ వ్యాప్తంగా రోడ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమణలు లేకుండా,అందరికీ అందుబాటులో,సురక్షితంగా ఉంచే లక్ష్యంతో వాక్ ఫ్రీ కార్యక్రమం కొనసాగుతోంది.

# ఖానాపూర్ లో భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



**తలకొండపల్లి,ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో ఇలవేల్పు అయిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయ శిఖర,విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.గ్రామ పెద్దలు,గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే వేడుకలలో శనివారం శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు..విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా శనివారం ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజాకార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.గుడి నిర్మాణ దాత గోగికర్ రమేష్ కుటుంబ సభ్యుల సమక్షంలో వేద పండితులు మంటప దేవత పూజలు,ఆవాహిత దేవత హోమం నిర్వహించారు. అనంతరం అమ్మవారి విగ్రహానికి జలాధివాసం,ధాన్యాధివాసం,పాలాధివాసం,ఫలాది పుష్పాధివాసం వంటి విశేష పూజలు చేశారు.హోమం,పూర్ణాహుతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గుడి నిర్మాణ దాత గోగికర్ రమేష్,గ్రామ సర్పంచ్ దుర్గాపురం అనిత శ్రీనివాస్ మాట్లాడుతూ...గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లి ఆశీస్సులతోనే గుడి నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు.గ్రామ ప్రజలంతా కలిసి ఈ ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుర్గాపురం అనిత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.నేడు ఆలయంలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన అత్యంత వైభవంగా జరుగుతుందని, అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని గ్రామ పెద్దలు నాయకులు పిలుపునిచ్చారు.

# " బోరోసిల్" ఆన్ గ్రౌండ్ కుకింగ్ కాంపిటీషన్




**సోమాజిగూడ,ఆగస్టు22(ప్రజాజ్యోతి) :** భారతదేశ ప్రముఖ కన్స్యూమర్‌వేర్ బ్రాండ్ అయిన బోరోసిల్, 'స్వాద్ కా సఫర్' గ్రాండ్ ఫినాలే కోసం భాగస్వామ్యం కుదుర్చుకుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోం చెఫ్‌లు, ఆహార ప్రియులు మరియు కస్టమర్లను ఒకచోట చేర్చి వంటలు, పోటీలు మరియు వినోదంతో కూడిన ఒక ఆహ్లాదకరమైన మధ్యాహ్నాన్ని ఆన్ గ్రౌండ్ కుకింగ్ కాంపిటీషన్ అందించిందన్నారు. ఈ ఫినాలేలో లైవ్ కుకింగ్ పోటీ నిర్వహించగా, ప్రముఖ సెలబ్రిటీ చెఫ్ హర్పాల్ సింగ్ సోఖీ జడ్జిగా వ్యవహరించారన్నారు. స్వాద్ కా సఫర్' పోటీలో భాగంగా ఎంపిక చేసిన ముగ్గురు ఫైనలిస్టులు గ్రాండ్ ఫినాలేలో తమ వంట నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశాన్ని దక్కించుకున్నారు. వారు చెఫ్ హర్పాల్ సమక్షంలో ప్రత్యక్షంగా వంటకాలను సిద్ధం చేశారు. ఈ పోటీ వారి సృజనాత్మకత, వంట విధానాలు మరియు రుచులకు పరీక్షగా నిలిచింది. చెఫ్ హర్పాల్ పోటీదారులతో ముచ్చటించి, వారు వండిన వంటకాలను రుచి చూసి, విలువైన సూచనలను అందించారు. ఆ తరువాత సి.వనమాల వర్ధన్‌ను 'స్వాద్ కా సఫర్' విజేతగా ప్రకటించి సత్కరించారన్నారు.

# ఉప్పల్ నల్లచెరువు లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం




**ఉప్పల్,ఆగస్టు22,ప్రజాజ్యోతి:** ఉప్పల్‌లోని నల్లచెరువు కట్ట దగ్గర శనివారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమవడంతో స్థానికంగా కలకలం రేగింది.ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం.. గత రెండు నెలలుగా విధులు నిర్వహిస్తున్న ఆయన, హెచ్‌జీ–593తో కలిసి బ్లూకోట్–4 విధుల్లో ఉన్నారు. ఉదయం సుమారు 9 గంటల సమయంలో హైడ్రా సిబ్బంది నుంచి డయల్–100కు సమాచారం అందింది. ఉప్పల్‌లోని నల్ల చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు వారు తెలిపారు. దీంతో వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న సిబ్బంది.. సుమారు 40 ఏళ్ల వయసున్న గుర్తుతెలియని వ్యక్తి, ఆకుపచ్చ రంగు టీషర్ట్ ధరించి చెరువులో మృతిచెందిన స్థితిలో ఉన్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని చెరువు నుంచి వెలికితీసి, అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉండగా.. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టి, మృతుడి ఆచూకీ, మృతికి గల కారణాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.

# కాగ్నా వంతెనపై మళ్లీ రంధ్రం.. నాణ్యతపై అనుమానాలు!

**వికారాబాద్ :** తాండూరు పట్టణ సమీపంలోని కాగ్నా నదిపై నిర్మించిన వంతెనపై మరోసారి రంధ్రం ఏర్పడటం కలకలం రేపింది. గతేడాది జూలైలో ఇదే వంతెనపై రంధ్రం ఏర్పడగా.. తాజాగా శుక్రవారం మరోసారి రంధ్రం పడింది. సుమారు ఐదేళ్లుగా ఈ వంతెనపై రాకపోకలు సాగుతున్న నేపథ్యంలో రెండుసార్లు రంధ్రాలు ఏర్పడటంపై వాహనదారులు, స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. గతేడాది జూలై చివర్లో కాగ్నా వంతెన రహదారిపై రంధ్రం ఏర్పడింది. దీంతో సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో మరమ్మతులు చేపట్టారు. మరమ్మతులు పూర్తయి ఏడాది కూడా గడవకముందే తాజాగా మరోసారి రంధ్రం ఏర్పడటం వంతెన నిర్మాణ నాణ్యతపై ప్రశ్నలు తలెత్తేలా చేసింది. రహదారిపై ఏర్పడిన రంధ్రం కారణంగా ప్రమాదాలు చోటుచేసుకోకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. రంధ్రం ఏర్పడిన ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనదారులు అటువైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వాహనదారులు కోరుతున్నారు. వంతెనపై రంధ్రం ఏర్పడిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే సోదరుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆర్‌అండ్‌బీ అధికారులు, నేషనల్ హైవే కాంట్రాక్టర్లను పిలిపించి పరిస్థితిపై చర్చించారు. వాహనదారులు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. వంతెన పనులు ఎవరు చేశారనేది ప్రస్తుతం ముఖ్యమైన విషయం కాదని, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ముందుగా భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. పక్కనే మరో వంతెన నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయని, రెండు వంతెనల్లోనూ ఏవైనా లోపాలు ఉన్నట్లు గుర్తిస్తే వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. కాగ్నా వంతెనపై వరుసగా రంధ్రాలు ఏర్పడుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు వంతెనను పూర్తిస్థాయిలో పరిశీలించి నిర్మాణ నాణ్యతపై సాంకేతిక పరీక్షలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు

# బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ 2026 పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్** బతుకమ్మ పండగ సందర్భంగా తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 'యంగ్ ఫిల్మ్ మేకర్ ఛాలెంజ్ 2026 – సీజన్ 2' పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎఫ్డీసీ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను శనివారం ఎఫ్డీసీ ఎండీ జి. ముకుంద రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా, ఎఫ్డీసీ ఈడీ కిషోర్ బాబులతో కలిసి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, పండుగలు, కళారూపాలపై షార్ట్ ఫిలిం, పాటల పోటీలు ఉంటాయన్నారు. ఈ సారి కొత్తగా జానపద పాటలు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ఇన్ఫ్లుయెన్సర్ల వీడియోస్, వ్యాసాలు (ఆర్టికల్స్) కు చోటు కల్పించారు. ఈ పోటీ యువ ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రియేటివ్ డైరెక్టర్ రాజ్ కొండా మాట్లాడుతూ ఈ పోటీలు యువతకు భవిష్యత్తులో సినీ రంగంలో అవకాశాలను సృష్టిస్తాయని, సృజనాత్మక కంటెంట్కు వేదికగా నిలుస్తాయని తెలిపారు. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి, పండగలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు విస్తృత స్థాయిలో ప్రాచుర్యం పొందేందుకు ఈ పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. లఘు చిత్రాల నిడివి 3 నిమిషాలు, పాటల రన్టైమ్ 5 నిమిషాలకు మించకూడదు. ఆయా వీడియోలు 4కే రిజల్యూషన్ కలిగి ఉండాలి. ఆసక్తి కలిగిన వారు వాటిని 2026 సెప్టెంబర్ 15లోపు మెయిల్ కు గానీ, 8125834009 వాట్సాప్ నంబరుకు గానీ పంపాలి. అనంతరం నిపుణులతో కూడిన జ్యూరీ విజేతలను ప్రకటిస్తుంది. ఈ పోటీలలో ప్రథమ బహుమతి రూ.3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.2 లక్షలు, తృతీయ బహుమతి రూ. లక్ష. మరో ఐదుగురికి కన్సోలేషన్ బహుమతిగా రూ.20 వేల చొప్పున అందించనున్నారు. ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు ప్రదానం చేస్తారు

# మొబిలిటీ వ్యాలీని సందర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, డా. మెతుకు ఆనంద్

**వికారాబాద్** మొమిన్‌పేట్ మండలం: ఎన్కతల గ్రామ పరిధిలోని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టిఎస్ఐఐసి) ఆధ్వర్యంలో ప్రతిపాదిత తెలంగాణ మొబిలిటీ వ్యాలీ ప్రాంతాన్ని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మరియు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్ సందర్శించారు.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామని స్పీకర్ హామీ ఇచ్చినా అమలు కాలేదని, ఆగిపోయిన మొబిలిటీ వ్యాలీ అభివృద్ధి పనులను వెంటనే వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.డా. మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, తాము ప్రతిపక్షంలో ప్రజల తరఫున పోరాటం చేస్తున్నామని, ప్రజా సమస్యలు ప్రస్తావిస్తే వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. వికారాబాద్ జిల్లాలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని ఆయన ఆరోపించారు.ఎన్కతల గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కంపెనీ వస్తే స్థానిక యువతకు ఉద్యోగాలు వస్తాయని భూములు ఇచ్చామని, కానీ రెండేళ్లు గడిచినా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# జార్జిరెడ్డి పి డి స్ యూ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

**గోదావరిఖని :** జార్జిరెడ్డి పి డి స్ యూ ఆధ్వర్యంలో ఆగస్టు 24, 25 తేదీలలో ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని జార్జిరెడ్డి పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు నరేష్ రత్న పిలుపునిచ్చారు× విద్యార్థులు, యువత సమాజంలోని రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిణామాలను శాస్త్రీయ దృక్పథంతో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, నిరుద్యోగం, విద్యా రంగంలో ప్రైవేటీకరణ, ఫీజుల భారం, సామాజిక అసమానతలు వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవడానికి రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని తెలిపారు...విద్యార్థి ఉద్యమాల చరిత్ర, ప్రజా ఉద్యమాల పాత్ర, దేశ రాజకీయ పరిస్థితులు, విద్యార్థుల హక్కులు, సామాజిక బాధ్యత తదితర అంశాలపై లోతైన చర్చలు, అధ్యయన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అధ్యయనం, ఐక్యత, పోరాటం అనే స్ఫూర్తితో విద్యార్థులు తమ హక్కుల కోసం ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# దళితబంధు సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోలుగూరి నరేష్ నియామకం.

**జమ్మికుంట :** దళిత బంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోగిలా మహేష్, శనివారం రోజున జమ్మికుంట పట్టణానికి చెందిన కొలుగూరి నరేష్, కు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామక పత్రాన్ని వారి చేతుల మీదుగా అందజేశారు.దళిత బంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోగిలా మహేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దళిత బంధు సాధన సమితి కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న దళిత వ్యతిరేక విధానాలను ఊరూరా ప్రచారం చేస్తామని,దళిత సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు తెలిపారు.ఈ సందర్భంగా కోలుగూరి నరేష్ మాట్లాడుతూ,, హుజురాబాద్ నియోజకవర్గంలో దళితబంధు రెండవ విడత నిధులు మంజూరు చేయాలనీ గత 2 సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం చాలా ఆనందంగాఉందని రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయిలో పోరాటం చేసే అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు మరియు నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కొగిలా మహేష్ కు ధన్యవాదలు తెలియజేస్తున్నామని వారు అన్నారు..

# ఘనంగా బందే రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

పట్టుదలతో, కష్టపడి చదివే తత్వం అలవర్చుకోవాలి

సిఐ సత్యనారాయణ

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు నోట్ పుస్తకాల పంపిణీ



**యాచారం, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** కురుమిద్ద మాజీ వార్డు సభ్యులు బందె రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అభిమానుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మ పిఎస్ సిఐ సత్యనారాయణ పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, నోటి పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి చదివే తత్వం అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చని సీఐ అన్నారు. విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని సేవా కార్యక్రమాలు మరింత కొనసాగించాలని ఆకాంక్షించారు. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. ప్రతి ఏటా ఎస్ఎస్సి లో ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు తగిన ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల మధ్య సేవా కార్యక్రమాలతో జన్మదినాన్ని నిర్వహించుకోవడం సంతోషంగా భావిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, టీచర్లు, విద్యార్థులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీపీ మండల్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి యాదవ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ విజ్ఞప్తి



**హైదరాబాద్, ఆగస్ట్ 22 (ప్రజా జ్యోతి) :** బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో కీలక పాత్ర పోషించిన బీపీ మండల్(బిందేశ్వర్ ప్రసాద్ మండల్) జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని యాదవ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు యాదవ జేఏసీ వైస్ చైర్మన్ చిలుకల శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. బీపీ మండల్‌కు భారతరత్న పురస్కారం ప్రకటించాలని, ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని వారు కోరారు. మండల్ కమిషన్ సిఫారసులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బీసీల సామాజిక, విద్యా, ఆర్థిక అభ్యున్నతికి మండల్ చేసిన కృషిని భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. కిషన్ రెడ్డిని కలిసిన వారిలో యాదవ జేఏసీ స్టేట్ మీడియా కన్వీనర్ ప్రశాంత్ యాదవ్‌తో పాటు పలువురు యాదవ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# అంజయ్య నగర్ లో ఏడంతస్తుల భవనం నేలమట్టం

ఘటన స్థలానికి చేరుకున్న పీఏసీ చైర్మన్ గాంధీ, మున్సిపల్ కమిషనర్ జి సృజన ఐఏఎస్




**శేరిలింగంపల్లి,ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కాలనీ లో నాలను అనుకుని అక్రమంగా తక్కువ స్థలంలో ఏడు అంతస్తులతో నిర్మిస్తున్న భవనం ప్రమాదవశాత్తు ఒక్కసారిగా కుప్పకూలింది.... విషయం తెలియగానే సంఘటన స్థలానికి సీఎంసి కమిషనర్ సృజన, హైడ్రా కమిషనర్ రంగనాథ్,జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, డీసీపీ రీతి రాజ్,తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, సీసీపీ వెంకన్న ఎన్ డిఆర్ఎఫ్, హైడ్రా,టౌన్ ప్లానింగ్, సీఎం విభాగం అధికారులతో కలసి హుటాహుటిన చేరుకొని,సంఘటన స్థలాన్ని పరిశీలించిన,సహాయక చర్యల్లో పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.... భవనం ఆకస్మాత్తుగా కూలిపోవడం చాలా దురదృష్టకరమైన విషయం అని,చాలా బాధాకరం అని, నిర్లక్ష్యంగా నిర్మాణం చేపట్టిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తు లో ఇటువంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నిర్లిప్తతను వదలలని,అనుమతుల పై స్పష్టత కలిగి ఉండాలని, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని,సహాయక చర్యల్లో వేగం పెంచాలని,తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు పిఎసి చైర్మన్ గాంధీతెలియచేశారు. యజమాని,బిల్డర్ల అత్యాశ వలన అక్రమంగా నిర్మించిన భవనం కూలిపోవడం జరిగినది అని, దీని వలన పక్కనే ఉన్న నిర్మాణాలు సైతం పాక్షికంగా కూలిపోయాయి అని,ఇద్దరు మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం అని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను అని,వారికి ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా 31 మందికి కంటి అద్దాల పంపిణీ




అల్వాల్ ఆగస్టు 22 ప్రజా జ్యోతి లయన్స్ క్లబ్ ఆఫ్ అల్వాల్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపులో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. కంటి పరీక్షల్లో అద్దాలు అవసరమని గుర్తించిన సుమారు 31 మంది వ్యక్తులకు కంటి అద్దాలను అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, ప్రజలకు ఆరోగ్య సేవలను అందించాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందించడం ద్వారా వారి దైనందిన జీవితంలో మరింత మెరుగైన దృష్టి కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు లయన్ జయంతి, లయన్ సత్యనారాయణరావు, లయన్ వెంకటరమణ, రవీందర్, కోటేశ్వరరావు, ప్రమీల కుమార్, జేఏసీ నాయకుడు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 15 పార్కుల అభివృద్ధికి శ్రీకారం

. కంటోన్మెంట్‌ను సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, ఆగస్టు22.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని మరింత సుందరంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో నియోజకవర్గంలోని వివిధ వార్డుల్లో 15 పార్కులను అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు హెచ్ఎండీఏ, అర్బన్ ఫారెస్ట్ శాఖల అధికారులతో కలిసి ఆయా పార్కులను సందర్శించి స్థలాలను పరిశీలించి, కొలతలు తీసుకున్నారు. పార్కుల్లో వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు, చిన్నారుల ఆట స్థలాలు తదితర సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు జంపన ప్రతాప్ వెల్లడించారు.

# రసూల్‌పురలో ఉచిత హెల్త్ క్యాంపు

ప్రజల ఆరోగ్యమే ముఖ్య లక్ష్యం: ఎమ్మెల్యే శ్రీగణేష్



**సికింద్రాబాద్,నేడు న్యూస్:** రసూల్‌పుర వార్డు–2లోని మార్గదర్శిని కాలనీ జైన్ మందిర్ కమ్యూనిటీ హాల్‌లో జన హిత ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంపును కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం ప్రారంభించారు. మార్గదర్శిని కాలనీ అసోసియేషన్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో స్థానికులకు బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే అత్యంత ముఖ్యమని, పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. జన హిత ట్రస్ట్, మార్గదర్శిని కాలనీ అసోసియేషన్ సేవలను అభినందించారు. నియోజకవర్గంలోని అన్ని వార్డుల్లో ఇలాంటి హెల్త్ క్యాంపులు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, వైద్యులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలకు అడ్డు కట్ట కట్టేది ఎవరు

మాజీ ఎంపీ పేరు చెప్పుకొని పనులు కానిస్తున్న బడాబాబులు?

మొయినాబాద్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలపై అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?





మొయినాబాద్: ఆగస్టు 22 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కట్టడాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. పెద్ద మంగళారం రెవెన్యూ పరిధిలోని హైదరాబాద్ నగర్ ప్రాంతంలో ఓ ఫామ్‌హౌస్ నిర్మాణంపై స్థానికంగా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు ఫామ్‌హౌస్ మాజీ ఎంపీ రంజిత్ రెడ్డికి చెందినదని ఒక వ్యక్తి పేర్కొన్నట్లు సమాచారం. అయితే ఈ విషయంపై సంబంధిత అధికారులు అధికారికంగా స్పష్టత ఇవ్వాల్సి ఉంది. మొయినాబాద్ ప్రాంతంలో జీవో--111 నిబంధనలు అమల్లో ఉన్నప్పటికీ అనేక ప్రాంతాల్లో నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయా? వాటికి ఎవరి అనుమతులు ఉన్నాయి? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. మాజీ ఎంపీ పేరు చెప్పుకొని కొందరు బడాబాబులు పనులు కానిస్తున్నారనే ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. ప్రజాప్రతినిధుల పేర్లను ఉపయోగించి నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నట్లయితే, వాటిపై అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

మున్సిపల్ పరిధిలో నిర్మాణ అనుమతులు, భూ వినియోగ నిబంధనలు, పర్యావరణ పరిరక్షణ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్నదానిపై సంబంధిత శాఖలు తనిఖీలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు ఎవరు పాల్పడినా రాజకీయ పలుకుబడితో సంబంధం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు వస్తున్నప్పటికీ అధికారులు స్పందించకపోతే నిబంధనల ఉల్లంఘనలకు మరింత ఊతం లభించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారులు పారదర్శకంగా విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నారు,

# ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు



**తలకొండపల్లి,ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ పులేందర్ రెడ్డిని కలిసి హాస్టల్ స్ట్రెంత్, విద్యార్థులకు అందుతున్న వంట నాణ్యత, వసతులు, ప్రభుత్వం నుండి హాస్టల్ కు వచ్చే స్పెషాలిటీల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెన్నకేశవులు మాట్లాడుతూ.. తాను గతంలో ఇదే హాస్టల్ లో చదువుకున్నానని, ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నానని అన్నారు. గతంలో తన హాస్టల్ అనుభవాలను వార్డెన్ తో పంచుకున్నానని, అప్పటికి ఇప్పటికి ఉన్న పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయన్నారు. గతంలో హాస్టల్ లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండేదని, ప్రస్తుతం స్ట్రెంత్ తగ్గడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం ఎస్సీ హాస్టళ్లకు అన్ని వసతులు కల్పించాలని, నాణ్యమైన భోజనం, మెరుగైన సదుపాయాలు కల్పించి విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పేద విద్యార్థులకు హాస్టల్ ఎంతో ఉపయోగకరమని, వారి చదువుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని వార్డెన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది తదితరులున్నారు.

# ఉద్యమకారుల హామీలను తక్షణమే అమలు చేయాలి



**అల్వాల్, ఆగస్టు 22:** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన అమలు చేసి వారికి న్యాయం చేయాలని అల్వాల్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం అల్వాల్ జేఏసీ ప్రాంగణంలో అఖిలపక్ష తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జేఏసీ నాయకుడు సురేందర్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగాలను ప్రభుత్వం గుర్తించి, మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్‌తో పాటు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకుని, అర్హులైన ఉద్యమకారులందరికీ ప్రయోజనం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, ఇచ్చిన హామీలను నెరవేర్చి వారికి గౌరవం కల్పించాలని పత్రికాముఖంగా కోరారు. కార్యక్రమంలో ఏర్పుల దయాకర్, శోభన్ బాబు, రవి, సురేష్, అనిల్ రాజు, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# నేడు చిన్న రావిరాల గ్రామపంచాయతీలో బోనాల పండుగ వేడుకలు



**అబ్దుల్లాపూర్‌మెట్ ఆగస్టు 22 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని చిన్న రావిరాల గ్రామపంచాయతీలో గ్రామ దేవతల బోనాల పండుగ వేడుకలు నేడు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామం పండుగ శోభను సంతరించుకోనుందని గ్రామ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్ తెలిపారు. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ దేవతలను భక్తిశ్రద్ధలతో కొలవడం, అమ్మవారికి బోనం సమర్పించడం అనాదిగా వస్తున్న ఆచారమన్నారు. పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని కోరుతూ అమ్మవారికి బోనాలు సమర్పించడం పండుగలో ప్రత్యేకతగా నిలుస్తుందన్నారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామానికి బంధువులు, సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో గ్రామం సందడిగా మారనుందని తెలిపారు. మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి తలపై బోనాలను మోస్తూ మేళతాళాలతో గ్రామ దేవతల ఆలయాలకు చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని చెప్పారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, పాడిపంటలతో పాటు గ్రామాభివృద్ధి కలగాలని కోరుకుంటూ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని బాలకిషన్ గౌడ్ తెలిపారు. గ్రామంలోని ప్రతి కుటుంబం భక్తి భావంతో వేడుకల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పండుగ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

# సమస్యలపై ఐక్యంగా పోరాడేందుకు సిద్ధం కావాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్

ఎమ్మెస్పి, ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీల ఎన్నిక

ఎన్నికైన వారందరికీ నియామక పత్రాలు అందజేత



**యాచారం, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి ములి మహేష్ మాజీ అధికార ప్రతినిధి మస్కు యాదగిరి ఆధ్వర్యంలో నల్లవెల్లి గ్రామ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులుగా జిల్లా చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా కందుకూరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా జిల్లా కృష్ణయ్య, అధికార ప్రతినిధిగా పెరుమాండ్ల వెంకటేష్ ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకోగా.. ఎమ్మెస్ పి కమిటీ అధ్యక్షులుగా జోగు జంగయ్య, ఉపాధ్యక్షులుగా కందుకూరి చిన్న ప్రధాన కార్యదర్శిగా జోగు యాదయ్య, అధికార ప్రతినిధిగా జిల్లా జంగయ్య ఇతర కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. మాదిగలను సంఘటితం చేసి సమస్యలపై ఐక్యంగా పోరాడేందుకు సిద్ధం కావాలని మహేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎన్నికైన వారందరికీ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# బోయినపల్లిలో ఆకస్మిక వాహన తనిఖీలు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు



**బోయినపల్లి, ఆగస్టు 22.(ప్రజా జ్యోతి):** ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా బోయినపల్లి పోలీసులు ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు ఆధ్వర్యంలో ఓల్డ్ బోయినపల్లి చివరి బస్‌స్టాప్ సమీపంలోని మున్సిపల్ వార్డు కార్యాలయం వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలు, నంబర్ ప్లేట్లను పరిశీలించారు. నంబర్ ప్లేట్ లేకపోవడం, నకిలీ లేదా ట్యాంపరింగ్ చేసిన నంబర్ ప్లేట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం వంటి నిబంధనల ఉల్లంఘనలను అరికట్టేందుకు చర్యలు చేపట్టారు. రోడ్డు ప్రమాదాల నివారణ, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడం, ట్రాఫిక్ నిబంధనల అమలే తనిఖీల ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించడంతో పాటు అవసరమైన చోట చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు రామకృష్ణ, పండు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# చందానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఏసీబీ అధికారుల ఆకస్మిక దాడులు

రూ.లక్ష లంచం తీసుకుంటుండగా ఎస్సై బాలరాజును పట్టుకున్నట్లు సమాచారం

ఎస్సైని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న ఏసీబీ అధికారులు



**శేరిలింగంపల్లి,ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** చందానగర్ ప్రజలకు న్యాయం చేయాల్సిన పోలీస్‌స్టేషన్‌లోనే లంచం వ్యవహారం వెలుగుచూడటం కలకలం రేపింది. హైదరాబాద్‌లోని చందానగర్ పోలీస్‌స్టేషన్‌పై అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఓ వ్యవహారంలో రూ.లక్ష లంచం తీసుకుంటున్న సమయంలో ఎస్సై బాలరాజును ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ప్రాథమిక సమాచారం. ముందస్తుగా అందిన ఫిర్యాదు ఆధారంగా ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వలపన్ని ఈ దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఫిర్యాదుదారుడి నుంచి ఎస్సై బాలరాజు రూ.లక్ష స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ బృందం రంగంలోకి దిగి పట్టుకున్నట్లు సమాచారం. లంచంగా తీసుకున్న నగదును స్వాధీనం చేసుకొని, దానికి సంబంధించిన ఆధారాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఎస్సై బాలరాజును అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు లంచం ఎందుకు డిమాండ్ చేశారు? ఏ కేసు లేదా ఫిర్యాదుకు సంబంధించి డబ్బులు అడిగారు? ఈ వ్యవహారంలో మరెవరైనా పోలీసు సిబ్బంది పాత్ర ఉందా? అనే కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం. పోలీస్‌స్టేషన్‌లోని సంబంధిత రికార్డులు, కేసు పత్రాలు, ఇతర ఆధారాలను కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు అధికారే లంచం తీసుకుంటూ పట్టుబడినట్లు సమాచారం రావడంతో చందానగర్ పరిధిలో తీవ్ర చర్చ జరుగుతోంది. విచారణ పూర్తయిన అనంతరం ఏసీబీ అధికారులు కేసుకు సంబంధించిన అధికారిక వివరాలను వెల్లడించే అవకాశం ఉంది. గమనిక: ఇది ప్రస్తుతం అందుబాటులో ఉన్న ప్రాథమిక సమాచారం ఆధారంగా రూపొందించిన వార్త. ఏసీబీ అధికారిక ప్రకటన అనంతరం కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు స్పష్టమవుతాయి

# చేతి బోరు పంపులకు మరమ్మతులు చేపట్టాలి



**అల్వాల్, ఆగస్టు 22 ప్రజా జ్యోతి** అల్వాల్ సర్కిల్ పరిధిలో చాలాకాలంగా పనిచేయకుండా ఉన్న చేతి బోరు పంపులను తక్షణమే మరమ్మతులు చేసి పునరుద్ధరించాలని కోరుతూ మాజీ కో–ఆప్షన్ సభ్యురాలు గొట్టిముక్కుల జ్యోతి శ్రీనివాస్ గౌడ్ శనివారం జలమండలి మేనేజింగ్ డైరెక్టర్‌కు వినతి చేశారు. మచ్చబొల్లారం, అల్వాల్, తుర్కపల్లి, కనాజిగూడ, సుభాష్‌నగర్, లోత్కుంట, వెంకటాపురం తదితర ప్రాంతాల్లో పలు చేతి బోరు పంపులు చాలా కాలంగా పనిచేయడం లేదని ఆమె తెలిపారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి అవసరాల కోసం ఈ నీటి వనరులపై ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. పనిచేయని చేతి బోరు పంపులపై తక్షణమే సర్వే నిర్వహించి మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట పాడైన పంపులు, పైపులు, ఇతర పరికరాలను మార్చాలని జలమండలి అధికారులను కోరారు. మరమ్మతులు పూర్తయ్యే వరకు ఆయా ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పెరుమళ్ళ హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు

పిఆర్జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూజలు అభిషేకాలు

పొద్దుటూరి వెంకన్న గుప్తా జ్ఞాపకార్థం అన్నదానం

ఆంజనేయ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మిస్తాం



**యాచారం, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):** అధునాతన సౌకర్యాలతో పురాతన ఆలయానికి కొత్త కల తెచ్చేలా ఆలయ పునర్నిర్మాణం చేపట్టనున్నట్లు పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షులు పొద్దుటూరి రవీందర్ గుప్తా తెలిపారు. శనివారం మేడిపల్లి శివారులోని పెరుమల్ల ఆంజనేయస్వామి దేవాలయం వద్ద రవీందర్ గుప్తా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజాభిషేకాల నిర్వహించి రవీందర్ గుప్తా తండ్రి పొద్దుటూరి వెంకన్న గుప్తా జ్ఞాపకార్థం అన్నదానం చేశారు. వర్షాలు విస్తారంగా కురిసి పాడిపంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పూజలు చేసినట్లు రవీందర్ గుప్తా చెప్పారు. ఆంజనేయ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మిస్తామని చెప్పారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు పాపిరెడ్డి, నాయకులు కొండ్రెడ్డి అచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ లోక్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.